# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా
ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.
web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

**సంపాదక వర్గము**
మిస్. పి. ఇందిరాదేవి
డా॥ యమ్. స్వర్ణముఖి
సి.వి. రమణ బాబు
పి.యస్.ఆర్.కె. ప్రసాద్
కె. మురళీ మోహన వర్మ

సంపుటి 39 సంచిక 1
పేజీలు 44
సెప్టెంబర్ 2019

5సం॥ల చందా రూ. 250
2సం॥ల చందా రూ. 120
సంవత్సర చందా రూ. 60
విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.
M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD

**ఈ సంచికలో ............................ ....... పేజీ**

శ్రీకృష్ణ కర్ణామృతము ....................4
శ్రీబాబూజీ ఉవాచ.................... 5
అమ్మమాట.................... 8
భజ గోవిందమ్ .................... ....................10
గురు నానక్ .................... ....................12
శౌచము .................... .................... ............14
రామాయణంలో స్త్రీ పాత్రలు ....................16
స్వామి దయానంద సరస్వతి ... ..............18
మార్పు .................... .................... ............ .........19
శ్రీమాతాజీవారి ఆశ్రమేతర కార్యక్రమములు................ ...........20
శ్రవణము .... ... ... ......... .................... ....................21
సంత్ దేవీదాస్ ... .... ..... ... ....................25
సప్తసప్తాహాల సత్సంగ సమావేశాలు - విజ్ఞప్తి 27
ప్రజ్ఞానం బ్రహ్మ .............. ................ ............. 28
యోగీశ్వరుని ఆశ్రయించిన వానికి యోగంతో పని లేదు.....30
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు....................32
బజారు పని ....................33
చంద్ర గ్రహణం ....... .................... ....................34
కైవల్యోపనిషత్ ... ....................37
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ...... .................... ....................41

# శ్రీ కృష్ణ కర్ణామృతము - సుశీలా ప్రసాద

**ద్వితీయాశ్వాసము - 45 వ శ్లో॥**

**నిధిం లావణ్యానాం నిఖిల జగదాశ్చర్యనిలయం,**
**నిజావాసం భాసాం నిరవధిక నిశ్శ్రేయసకరత్,**
**సుధా ధారా సారం సుకృత పరిపాకం మృగదశాం,**
**ప్రవర్యే మాఙ్గల్యం ప్రథమమధిదైవం కృతధీయామ్ ॥**

తాత్పర్యము -



సొగసునకు నిధియైనవాడును, ఎల్ల లోకములను అబ్బుర పరచువాడును, వెలుగులకు పుట్టుచోటును, హద్దులేని ఆనందం గలవాడును, అమృతపు జడివానయును, కామినుల యొక్క మన్నెముల పంటయైనవాడను, శిక్షిత బుద్ధులైన వారికి మంగళకరమైన వేల్పుడగు శ్రీకృష్ణుని ఆశ్రయింతుము.

1. బల్లకట్లు లేకుండానే సత్తెమ్మ నదిని ఎలా దాటగలిగింది?
2. శబ్దంలోని నిశ్శబ్దం అంటే ఏమిటి?
3. శాంతి కావాలంటే ధనాన్ని వదలుకోవాలా?
4. ఎటువంటి జంధ్యం ధరిస్తే దైవానుగ్రహం కలుగుతుంది?
5. కబీర్ తన తోటి శిష్యులకు ఎలా బుద్ధి చెప్పాడు?
6. వనవాసానికి వెడుతున్న రాముని కౌసల్య ఏమని దీవించింది?
7. వేదాల అసలు సారం ఏమిటి?
8. మార్పును హుందాగా స్వీకరించడం ఎలా?
9. మూడు పుట్టెల రహస్యం ఏమిటి?
10. ప్రకృతిని సైతం వశపరచుకున్న తల్లి ప్రేమ ఎవరిది?
11. సద్గురువులు అంటే ఎవరు?
12. తన భక్తితో బావిలోని నీటిని పైకి పొంగించిన భక్తుడెవరు?
13. భగవంతుడు మనకు చెప్పి పంపిన పనిని మనం ఎలా మరచిపోయాము?
14. ఉత్తరాయణంలో మరణించినవారు నిజంగా మోక్షాన్ని పొందుతారా?
15. ఈశ్వరుడు ఎక్కడ వుంటాడు?
16. బొంబాయి శాస్త్రిగారు ఆశ్రమవాసులు కావడానికి కారణం ఏమిటి?

***సమాధానాలు లోపలి పేజీలలో..........................***

# శ్రీబాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

24-2-1980

ఈరోజు ఉదయం వాకింగ్‌లో శ్రీ బాబూజీ "రామనామాన్ని గురించి చెప్పారు. శ్రీ రామనామం ఎంతో పవిత్రమైనది. ఎంతో దివ్యశక్తి గలది. దానిని స్మరించిన కోతి జ్ఞానిగా మారింది. కిరాతకుడు మహాభక్తుడయ్యాడు. శ్రీరామనామమే కదా, దానిలో ఏముంది? అనుకునే వారికి దానిలో విశిష్టత ఏమి లభిస్తుంది? విశ్వాసం ఉండాలి. విశ్వాసం లేనివారికి దాని విలువ ఏం తెలుస్తుంది?" అని ప్రశ్నించారు శ్రీ బాబు.



"చిల్లుకుండతో నీళ్ళు ఎన్ని తెస్తే మాత్రం ఏం లాభం? విశ్వాసం లేని మనస్సుతో ఎన్నిసార్లు స్మరణ చేస్తే మాత్రం ఏం లాభం? శ్రీ సమర్థ రామదాసుగారు ఈ నామాన్ని స్మరించే తరించారు. శ్రీ అంటే మంగళ స్వరూపమైనది. ఓం అంటే అకారమైన బ్రహ్మ. ఉకారమైన విష్ణు, మకారమైన మహేశ్వరుల ప్రణవనాదం. రా అంటే అగ్నిబీజం. మ అంటే అమృతబీజం. ఓం శ్రీరామ అని స్మరించటం వలన ఉత్పన్నమైన ధ్యానాగ్ని సమస్త పాతకములను హరింపజేస్తుంది. ఈ తారకనామంలో అంతటి మహత్తరశక్తి ఉంది" అని శ్రీ బాబూజీ చెపుతూ దానిని తెలియజేసే కథ చెప్పారు.

సమస్త వేదములను, భారతరామాయణ గ్రంథాలను ఆమూలాగ్రంగా పఠించిన ఒక మహాపండితుడు నదీతీరమున నివసిస్తుండేవాడు. ఆ నదికి ఆవలి ఒడ్డున నున్న గొల్ల సత్తెమ్మ ఆ పండితునికి అనుదినము ఉదయము పాలు పోస్తూ ఉండేది. గొల్ల సత్తెమ్మ నదిని బల్లకట్టు సహాయంతో దాటుతూ ఉండేది. ఒకనాడు నదిని దాటటం ఆలస్యం అయిన కారణంచేత గొల్లసత్తెమ్మ పండితునికి మామూలు ప్రకారంగా ఉదయం పాలు పోయలేక పోయింది.

ఆ పండితుడు సత్తెమ్మా! ఈ రోజు పాలు ఆలస్యంగా తెచ్చావేం? అని ప్రశ్నించాడు. ఆ పండితునికి ఉదయం అనుష్ఠానం అయిన వెంటనే పాలను సేవించే అలవాటు ఉంది. కాబట్టి సత్తెమ్మను ఆ విధంగా ప్రశ్నించాడు. "బాబుగారూ! ఈ రోజు నదిని దాటుటకు బల్లకట్టుపైన జనం ఎక్కువగా ఉన్నారు. అందువలన ఆలస్యమయింది" అని బదులు చెప్పింది. అంత నా పండితుడు "సత్తెమ్మా నదిని దాటుటకు బల్లకట్టు ఎందుకు? రామనామస్మరణ చేస్తే ఎటువంటి కష్టము లేకుండా నదిని దాటవచ్చు" అని చెప్పాడు.

ఆ క్షణంనుంచి సత్తెమ్మ రామనామస్మరణయే తన విధిగా పెట్టుకుంది. మనస్సు శ్రీరామచంద్రుని పాదకమలములపైనుంచి శ్రీరామ నామస్మరణ అనుక్షణం చేయుటవలన దేహభ్రాంతి తొలగిపోయింది. అప్పటి నుండి సత్తెమ్మ అనుదినము బల్లకట్టుతో నిమిత్తం లేకుండా నదిని దాటి ఉదయము ఆ పండితునికి పాలుపోస్తోంది. ఒకనాడు భాద్రపద మాసంలో నది వరదచేత పరవళ్ళు త్రొక్కుతోంది. ఆ దినము బల్లకట్టులేదు. అయినప్పటికి సత్తెమ్మ యథాప్రకారం ఉదయం పాలు తీసుకొని వచ్చింది. దానికి పండితుడు ఆశ్చర్యపడి "సత్తెమ్మా, బల్లకట్టులేదు కదా? ఎలా నదిని దాటివచ్చావు?" అని ప్రశ్నించాడు.

"బాబుగారూ, నేను శ్రీరామనామ స్మరణ చేసుకుంటూ నదిని దాటగలిగాను" అని బదులు చెప్పింది. దానికి ఆ పండితుడు ఇంత పండితుడనైన నేను సాధించనిది, చదువులేని గొల్ల సత్తెమ్మ ఎలా సాధించింది? అని ఆశ్చర్యపోతాడు. శ్రీరామనామంలో అంతటి మహత్తరశక్తి ఉంది.

"పండితులు వేదాలు, పురాణాలు పఠించినప్పటికి, శాస్త్రవాసన అనబడే ముసుగును కప్పి ఉంచుటచేత, శ్రీరామనామం యొక్క శక్తిని గ్రహించలేకపోతారు. అహంకార మమకారములనబడే ముసుగు రామనామముచే దగ్ధం చేయబడి, మనస్సు పరమాత్మనే సందర్శిస్తుంది. అట్టివారికి ఇంద్రియములతో శరీరముతో పని ఏముంది? అందుచేతనే గొల్ల సత్తెమ్మను రామనామమనే బల్లకట్టు నదీప్రవాహాన్ని దాటిస్తుంది.

అహంకార మమకారములతో రాగద్వేషాలతో ఈర్ష్యా, అసూయలతో కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములతో కూడిన మనస్సు ఇంద్రియ విషయ వాంఛలనే ఆకాంక్షిస్తుంది. జనన మరణాలతో

సుఖదుఃఖపూరితమైన, అశాశ్వతమైన, అనిత్యమైన శరీరముపైననే జీవుడు భ్రాంతి, మమకారము కలిగి ఉంటాడు. అజ్ఞానముసుగు వున్నంతవరకు జీవభ్రాంతి తొలగదు. తల్లిదండ్రుల, దారాపుత్రాదుల, స్నేహితుల ప్రేమ అనిత్యము, అశాశ్వతము. అవి దేహములో జీవుడు వున్నంతవరకే, దీనిని గ్రహించండి చాలు!" అని శ్రీ బాబూజీ చెప్పారు.

"ఒక వ్యాపారి లక్షలు గడించి, వయస్సు ఉన్న రోజులలో మంచి గృహాన్ని నిర్మించుకుని పేరు ప్రఖ్యాతలు గడించి జీవిస్తున్నాడు. ఆ వ్యాపారి వార్ధక్యం చేత కదలలేని స్థితిలో ఉన్నాడు. అతని కోడలు భర్తతో 'ఈ ముసలి మామగారంటే నాకు ప్రేమేకాని మన ఇంటికి మీ స్నేహితులు, మన బంధువులు అనేకమంది గొప్పవాళ్ళు వస్తుంటారు. ఈ ముసలి మామగారు మధ్య హాలులో ఉండి మూత్రవిసర్జన, మలవిసర్జన చేసి చాల అసహ్యపరుస్తున్నారు. ఈయనకి ఇంటి వెనుక వసారాలో వసతి ఏర్పాటుచేసి, అక్కడనే ఒక బాత్‌రూమ్ ఏర్పాటుచేస్తే ఆయనకీ మనకీ బాగుంటుందేమో ఆలోచించండి. ఈయన నిమిత్తం ఒక పనిమనిషిని కూడ నియోగించండి' అంటుంది. దానికి భర్త అంగీకరిస్తాడు.

మానవుడు తాత్కాలికమైన ఆ ప్రేమనే కాంక్షిస్తాడు. కాని పరమాత్ముని ప్రేమ ఆ రకంగా ఉంటుందా? అందరిని అన్నివేళలా ఒకేరీతిగా ప్రేమించే పరమాత్ముని ప్రేమని తిరస్కరిస్తారు మానవులు. ఇది న్యాయంగా ఉందా? ఇది వివేకంతో కూడినదేనా? ఆలోచించండి. వివేకశూన్యుడైన మానవుడు దేవుడున్నాడా? దేవుడిని చూపించండి? అని ప్రశ్నిస్తాడు. కట్టెలో నిప్పు ఉందా? అది కనపడుతుందా? ఎన్ని అగ్గిపెట్టెలను పరిశీలించినా దానిలో అగ్ని కనపడుతుందా? ఆ అగ్ని రాపిడి వలన మాత్రమే పుడుతుంది. కాబట్టి విశ్వాసముతో కూడిన మనస్సు అనబడే అగ్గిపుల్లతో, ధ్యానము అనే రాపిడివలన అగ్ని ఉద్భవింపచేస్తే ఆ జ్ఞానాగ్నితో అజ్ఞానాన్ని దహించి పరమాత్మను దర్శించ వీలుకల్గుతుంది.

ఈ చెప్పిన దాంట్లో మంచిని తీసుకోండి. చెడు ఏమన్నా వుంటే మాకు వదిలివేయండి" అన్నారు శ్రీ బాబు.

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## శబ్దంలోని నిశ్శబ్దాన్ని వినాలి

"మనందరమూ గురు సన్నిధానంలో వున్నాము. మానవ జన్మ వచ్చింది. తరించాలనే కోరిక కూడా కలిగింది. కనుక శ్రీ ఆదిశంకర భగవత్పాదులవారు అత్యంత దుర్లభం అని చెప్పిన మూడూ మనకి వున్నాయి. మరి వాటిని ఏ విధంగా వుపయోగించుకుంటున్నామని ఎవరిని వారు ప్రశ్నించుకోవాలి.

వారి వారి నైపుణ్యాన్ని బట్టి కదలికలతో కూడిన అనేక సేవలు చేయవచ్చు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి తీరవలసినదే. నిద్ర ఎవరికి అవసరంలేదు? అలాగే, తరించాలనుకునేవారు ధ్యానం చేసి తీరాల్సిందే. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా వారి వారి కర్తవ్యాలని నిర్వహించాలంటే ధ్యానం చేసి తీరాల్సిందే. ధ్యానం, సాధన చక్కగా సాగాలంటే సమాన దృష్టి కలిగి వుండటం చాలా అవసరం. 'నేను ధ్యానం చేస్తున్నాను' అని అనుకుంటే అది కర్మ అవుతుంది. అప్పుడు నీకు బాహ్య శబ్దాలన్నీ వినిపిస్తూనే వుంటాయి. బాహ్య శబ్దాలనే దాటలేకపోతే, ఇక అంతర శబ్దాలనేం దాటగలవు?



'శబ్దంలోని నిశ్శబ్దాన్ని' వినాలి. అదే ప్రణవం. నీలోనే వున్న ప్రణవాన్ని నువ్వు వినాలి అని చెబుతున్నాయి ఉపనిషత్తులు. రాత్రివేళ నిశ్శబ్దంలో నీలోని ప్రణవం, అనాహత శబ్దం వినిపిస్తుంది. ఓం లేని మంత్రం శిరస్సులేని మొండెం వంటిది. 'నమః' అని ఎందుకు అంటున్నావు అంటే, నీకు మనస్సు అనేది వున్నది కనుక. నిన్ను నీవు నీ ఇష్ట దైవాన్ని కంటే వేరు అని అనుకుంటున్నావు కాబట్టి, నమః అని నమస్కారం చేస్తే కానీ నీకు తృప్తి కలుగటం లేదు. సాకారంగా చూస్తే నీకు ఆ దివ్య పాదారవిందాలు కనిపిస్తాయి. నిరాకారంగా ఆ పదములు, గురు తత్వ విచారణ అనే పదముల ద్వారా అనుభవంగా అందుతోంది. ఇప్పుడు గురుపాద సన్నిధి ఎక్కడ వుంది? మనలోనే ప్రణవ స్వరూపులైన

గురుపరమాత్మ వున్నారు. అలా కాకుండా గురుదేవుడిని కేవలం 'ఇక్కడికి వచ్చారు, అక్కడికి వెళ్ళారు, ఇది తిన్నారు' అని తేలికగా మాట్లాడటం చాలా అవివేకం.

నువ్వు అనుకునే 'నేను' లో కూడా ఉన్నది నేనే అంటున్నారు శ్రీగురుదేవులు. ఈ శరీరాన్ని నడిపిస్తున్న ఆ చైతన్యం గురుదేవులే. గడియారం నడవాలంటే బ్యాటరీ వుండాలి. అది లేకపోతే గడియారం కదలదు. బ్యాటరీ ఒక్కటే వున్నా మనకి టైమ్ తెలియదు . కనుక మనకి టైమ్ తెలియాలంటే రెండూ వుండాలి. బ్యాటరీని పగులగొడితే దానిలోని శక్తి నీకు కనబడుతుందా? ఆ శక్తిని తెలుసుకోవాలంటే మనకొక ఉపకరణం కావాలి. బ్యాటరీలో దాగి వున్న శక్తి నిరాకారం, గడియారం సాకారం.

మన మనస్సుతో మనం మాట్లాడుకోవటం అనేది ధ్యానానికి కూర్చునేసరికల్లా మొదలవుతుంది. మిగతా వేళలలో మనస్సు మాట్లాడటం వినలేము. సాధకుడు గురు లక్ష్యార్థాన్ని జపించాలని ధ్యానానికి కూర్చుంటాడు. గురు ప్రార్థన చేస్తాడు. 'దైవం నా హృదయం లోనే వున్నాడని' శ్రీగురుదేవులు చెప్పారు. కనుక నాలోనే వున్న గురు దేవుడిని నేను దర్శించి తీరాలి అని దృష్టిని లక్ష్యార్థంపై కేంద్రీకరించి ధ్యానానికి ఉపక్రమిస్తాడు. ధ్యానం చేయగా చేయగా, చక్కటి ఆధ్యాత్మిక తరంగాలతో నిండిన ఆశ్రమ వాతావరణం బలం వలన, అతనిలోని వాసనా బలం తగ్గి, ధ్యాన బలం పెరుగుతుంది. అప్పుడు 'అమ్మ బాబోయ్! ధ్యానమే!' అన్న మాటలు రావు. ప్రపంచ వాసనలను బాపేది కేవలం ధ్యానం మాత్రమే.

అట్టి ధ్యానం చేయడానికి కావలసిన సాధనా సంపత్తిని, అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను ప్రసాదించి గురుపాదుకలు సర్వదా కాపాడు గాక! సుఖీభవ! సుఖీభవ!!

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

# భజ  గోవిన్దమ్

'భజ' అంటే పూజ. 'సేవ' అనికూడా అర్థం ఉంది. భక్తి తొమ్మిది మార్గాలు అని చెప్పబడింది. అవి:

**శ్రవణం కీర్తనం విష్ణోస్మరణమ్ పాదసేవనమ్ ।**
**అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్ ॥**

ఇవన్నీ 'భజ' లోకి వస్తాయి. 'భజగోవిన్దమ్' అంటే గోవిందుని భజించు అని అర్థం వస్తుంది. అంతేకాక శ్రీ శంకరులు తన గురువులైన శ్రీగోవిందపాదాచార్యులవారిని మొదటి శ్లోకంలో స్మరిస్తున్నారు.

'ఓ మూఢమతే! ప్రాపంచిక విషయాలలో పడి హరిని విస్మరించకు! నువ్వు వల్లించే వ్యాకరణ సూత్రాలు నిన్ను కాపాడలేవు. ధన ధాన్యాది సంపదలు, భౌతిక విద్యలు అంత్యకాలంలో నిన్ను రక్షించ లేవు. అవసాన దశలో మనలను ఆదుకొనేది 'హరి స్మరణము' మాత్రమే. శ్రీహరిని స్మరించు! ఏమాత్రం ఆలస్యం చేయకు! మనం నేర్చిన లౌకిక విద్యలు చివరి దశలో అక్కరకు రావు. హరిస్మరణ ఒక్కటే నిన్ను రక్షిస్తుంది. ఏ పనిలో ఉన్నా హరిస్మరణ మరువకు. అది నిన్ను కాలుని బారినుండి కాపాడుతుంది.

శ్రీబాబు భక్తులతో, "మిమ్మల్ని పలకరిస్తే శ్లోకాలు దంచేస్తారు. శ్లోకం లోకంలో పడితే శోకమే మిగుల్తుంది.. శ్లోకంలో బ్రహ్మజ్ఞానం దొరుకుతుందా? మీరు ధ్యానం చేసేటప్పుడు శ్లోకంలో భావాన్ని విచారణచేసి, మనస్సు తదాకారాన్ని పొందితే అక్కడ బ్రహ్మ పదార్థం దొరుకుతుంది. లోకంలో ఎవరు ప్రభువు? ఎవరు ధనికుడు? ఎవరు శాంతివంతుడో చెప్పండి? శ్రీ శంకర భగవతపాదాచార్యులవారు చెప్పారు కదా! ఆశని ఎవరైతే జయిస్తారో వారే నిజమైన ధనికుడు, శాంతివంతుడు, సుఖవంతుడు. ఆశాపాశాల బంధాల నుండి విముక్తిని ప్రసాదించే సులువైన మార్గం ఉంది. "భజగోవిందం, భజగోవిందం!" అని గోవిందుని భజించు., ధ్యానించు. ముందుగా గోవిందుని విశ్వసించు. భజించు, ధ్యానించు. మరువకు. గోవిందుడిని ఎప్పుడు మరుస్తావో అప్పుడు మాయ నీలోకి ప్రవేసిస్తుంది. సుఖశాంతులకు

దూరమవుతావు" అన్నారు.



**2. మూఢ జహీహి ధనాగమతృష్ణాం,**
**కురు సంవృద్ధిం మనసి వితృష్ణాం।**
**యల్లభసే నిజ కర్మోపాత్తం,**
**విత్తం తేన వినోదయచిత్తమ్ ॥**

జీవుడు సత్యానికి దూరుడై విషయ భోగాలలో మునిగి దుఃఖాల పాలౌతాడు. శ్రీ శంకరులు ఈ జటిల సమస్య నెత్తిమీద మేకు కొడతారు- ధన సంపాదనపై తృష్ణ వదులుకోండి (జహీహి). ఇక్కడ ధనం అంటే డబ్బే కాదు, విషయభోగాలు కూడా. వాటిని పొందిన మానవుడు,'.నేను సుఖాలను అనుభవిస్తున్నాను' అని తాత్కాలిక తృప్తి చెందుతాడు. ఈ సుఖాల వెనుకే దుఃఖం ఉంటుంది అని గ్రహించడు.

ధనం సంపాదించటాన్ని తత్త్వం ఖండించదు. 'తృష్ణ' పెంచుకో వద్దని చెబుతుంది. మనస్సులో మోహం నశించాలి. నిర్మలమైన మనస్సుతో కోరికలు లేకుండా(వితృష్ణ) నిత్య వస్తువును ధ్యానించాలి. మనస్సులో భగవద్భావన, తత్త్వ విచారణ నిలుపుకోవాలి. మరి ధనం అక్కర లేకపోతే ఈ ప్రపంచంలో జీవించటం ఎలా? అనే ప్రశ్న వస్తుంది.

శ్రీశంకరులు ఈ ప్రపంచంలో ఎలా ఉండాలో చెబుతున్నారు- "ఉన్నదానితో సంతృప్తి చెంది ఆనందంగా జీవించు" అన్నారు. మనస్సును విచ్చలవిడిగా వదిలితే కోరికలకు అంతుఉండదు. అసంతృప్తే మిగులుతుంది. నిజాయితీగా జీవిస్తూ తృప్తిగా జీవనం చేయాలి.

ధన తృష్ణ మానవుని పతనానికి కారణమవుతుంది. విషయాసక్తి అంతులేని దుఃఖాలకు దారి తీస్తుంది. కఠోపనిషత్తులో నచికేతుడు కాలునితో ఇలా అంటాడు- తనకి ఉన్నదానితో మానవుడు తృప్తి పడడు. **"న విత్తేన తర్పణీయో మనుష్యః"** అని. వివేకచూడామణిలో **"అమృతత్త్వస్య నా శాన్తి విత్తేన త్యేవ హిశ్రుతిః" (శ్లో॥7)** అమృతత్త్వం ధనం ద్వారా సిద్ధించదు. బృహదారణ్యకం కూడా ఇదే చెబుతోంది.

తృప్తి, వైరాగ్యం ద్వారా నిజమైన ఆనందం పొందవచ్చు. **"తేన త్యక్తేన భుంజీథా మా గృధ తస్య సిద్ధనమ్"** ఈశావాశ్యం. దానిని విడిచిపెట్టి ఆనందాన్ని పొందు. ఇతరులపైన ఆశ వదులుకో. కాంచనం మీద దృష్టి పోవాలి.

-సశేషం

# గురు నానక్

- వెంకటస్వామి

శ్రీ గురునానక్ పంజాబ్ రాష్ట్రంలోని కల్యాండ్ గ్రామంలో 1460లో జన్మించారు. ఈ బాలుడు జన్మించగానే నవ్వాడని, దేవదుందుభులు మ్రోగాయని, వాటిని చాలామంది విన్నారని చెబుతారు. కుటుంబ జ్యోతిష్కుడు ఆ బాలుని చూసి, నమస్కరించి, ఇతను రాజ లాంఛనాలతో గౌరవింపబడతాడని చెప్పాడు.

నానక్ మొదట హిందూ గురువుల వద్ద అక్షరాభ్యాసం చేసి, ప్రాథమిక విద్యను అభ్యసించాడు. తరువాత ముస్లిమ్ గురువుల వద్ద అరబిక్, పర్షియన్ భాషలను అభ్యసించాడు. నానక్ ఎక్కువగా పాఠశాలకు వెళ్ళలేదు. పాఠశాల నెపంతో దగ్గర వున్న అడవులలోకి వెళ్ళి, పండితులు, సాధువులతో చర్చలు జరిపి, అన్ని మతముల సారమును గ్రహించి, నిర్గుణోపాసకుడయ్యాడు.

నానక్‌కు ఇహ చదువురాదని గ్రహించి అతని తల్లిదండ్రులు అతనిని పశువుల కాపరిగా నియమించారు. అందులోనూ తండ్రికి ఆశా భంగం అయింది. నానక్ ధ్యానంలో వుండగా పశువులు తప్పించుకుని పోవడం వలన యజమానికి వాటి మూల్యం నానక్ తండ్రి చెల్లించవలసి వచ్చింది. ఒకరోజు నానక్ బయట పడుకుని వుండగా, అతని ముఖమునకు ఎండ తగలకుండా పెద్ద నాగు పాము పడగ పట్టి నిలిచింది. అది చూసిన గ్రామస్థులంతా ఇతను దైవాంశ సంభూతుడని విశ్వసించారు.

తండ్రి నానక్‌కు ఉపనయనం చేయించడానికి ముహూర్తం నిర్ణయించాడు. చుట్టుప్రక్కల వారందరూ ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ నానక్ మాత్రం యజ్ఞోపవీతమును ధరించడానికి నిరాకరించి, జంధ్యము మైలపడినదని కాబట్టి దానిని ధరించనని, దయను వత్తిగా చేసి, సంతృప్తిని సూత్రముగా చేసి, నిగ్రహమును ముడివేసి, సత్యమును పురియెక్కించి ధరించిన యెడల అది ఎన్నడూ తెగిపోదని, మైలపడదని, మసిగాదని చెప్పి, అట్టి జంధ్యమును ధరించిన రోజే దైవానుగ్రహము కలుగుతుందని చెప్పాడు.

సంసార భారము పైన పడిన యెడల తిక్క కుదురుతుందని, తండ్రి 14వ ఏటనే పటాల వాస్తవ్యుడైన మూళ కుమార్తె సులభనితో నానక్ వివాహం జరిపించాడు. అచిరకాలంలోనే నానక్‌కు ఇద్దరు

పుత్రులు కలిగారు. అయినా కూడా నానక్ పరధ్యానంలోనే వుండటం గమనించి, అతని తండ్రి అతనిచేత బ్రతుకుతెరువు కోసం దుకాణం పెట్టించడానికి నిశ్చయించి, కొంత సొమ్ము అతనిచేతికిచ్చి, సరుకుల నిమిత్తం ప్రక్కనే వున్న చుహర్‌ఖానే గ్రామానికి పంపించాడు.

దారిలో కొంతమంది సాధువులు కనిపించి, వారు కొద్ది రోజులుగా తిండిలేక ఆకలితో మలమల మాడుతున్నామని చెప్పగా, ఆ డబ్బు వారి ఆరాధనకు వినియోగించి, వట్టి చేతులతో ఇంటికి తిరిగి వచ్చాడు. తండ్రి కోపించగా, 'తండ్రీ! నీవే కదా! లాభసాటి బేరం చెయ్యమని చెప్పింది. ఆకలి గొన్న సాధువులకు అన్నమీయటం కంటె మీకును, నాకును లాభసాటియైన బేరం ఇంకొకటి ఏముంటంద'ని జవాబిచ్చాడు. వ్యవసాయం చేయడానికి కూడా నానక్ నిరాకరించాడు. నానక్ తల్లి కుటుంబ గౌరవం కాపాడమని కోరగా, నానక్ తల్లితో 'అమ్మా! మంటల్లో మగ్గిపోతున్న ఈ ప్రపంచాన్ని కాపాడమని నాకు పిలుపు వచ్చింది. కుటుంబంలో పడి బూడిద అవటం నీకిష్టమా! లేక మంటల్లో పడిపోతున్న వారిలో వీలైనంత మందిని రక్షించడం నీకు ఇష్టమా?' అని అడిగాడు.

నానక్ సుల్తాన్‌పూర్ నవాబు కొలువులో వుండగా మూడు రోజులు కనబడలేదు. ఆయన ఉదయం వయ్యీన్ అనే వాగుకు స్నానానికని వెళ్ళి అక్కడ ధ్యాననిమగ్నుడయ్యాడు. నానక్ అందులో మునిగిపోయాడని అందరూ భావిస్తుండగా, తిరిగి నానక్ కనిపించాడు. ఆ మూడు రోజులు సమాధి అవస్థలో ఆయనకు భగవంతుడు దర్శనమిచ్చి దీవించి, అప్పడి నుండి నానక్ గురుదేవుడుగా ఖ్యాతి పొందగలవని ఆయనకు ఒక వస్త్రాన్ని ఇచ్చాడు. సమాధి నుండి మేల్కొని నానక్ ఆ అంగవస్త్రం కట్టుకుని గ్రామంలోకి తిరిగి వచ్చాడు. నానక్‌కు అక్కడ హిందువులు, ముస్లింలు అని వేరువేరుగా ఎవరూ కనబడ లేదని, ఉన్నది మానవులు ఒక్కటే అని తలచాడు. అదే విశ్వమతం!

ఒకసారి మసీదులో ప్రార్థించే నిమిత్తం నానక్‌ను ఒక కాజీ మసీదుకు తీసుకువెళ్ళాడు. ప్రార్థన అయ్యాక బయటకు వచ్చాడు. నానక్ కాజీని 'నీవు ప్రార్థిస్తున్నానని చెప్పావు కానీ, అది నిజం కాదు. నీ శరీరం మసీదులో వున్నదికాని, నీ మనస్సు మాత్రం కాబూలులోని జాతి గుఱ్ఱాల బేరంపై వున్నది' అన్నాడు. అది విని కాజీ ఆశ్చర్యపోయి, పాదాలపై పడి క్షమించమని అడిగాడు. అక్కడి నుండి నానక్ భగవదాజ్ఞ పాలించడానికి మర్దానా అనే శిష్యుడితో కలసి అడవులలోకి వెళ్ళిపోయాడు.

-సశేషం

# శౌచము

- కీ.శే. వి. చిరంజీవి

తన తోటి శిష్యులకు గుణపాఠం నేర్పాలి అనుకున్నాడు కబీర్. ఆ ఆశ్రమంలో మిగిలిన శిష్యులందరికీ కబీర్ అంటే పడటం లేదు. కారణం అతను మహమ్మదీయుడవటమే. అది తామంతా హిందువులమని, తమతోపాటుగా మహమ్మదీయుడు ఉండటం వారంతా అవమానంగా భావించారు. కానీ వారి గురువుగారికి ఈ భేదాభిప్రాయాలు ఏవీ లేవు. తమ శిష్యులందరినీ సమాన దృష్టితోనే చూసుకునేవారు. కబీర్‌ను చూసిన తరువాత అతనిలోని సాత్విక మనసు ఆయనకు తెలిసింది. ఆత్మజ్ఞానానికి కావలసిన అర్హత అతనిలో వున్నది. అంతకు మించిన అర్హత ఏం కావాలి? ఈ కులాలు, మతాలు అన్ని గుణాన్ని సాత్వికం చేయడానికే కదా! అలాంటి సాత్విక మనస్సుగల కబీర్ ఉపదేశానికి అర్హుడే! - ఈ అభిప్రాయంతో ఆయన కబీర్‌ను శిష్యునిగా చేర్చుకున్నారు.

గురువుగారికి వున్నంత చిత్త శుద్ధి శిష్యులకు లేదు. వారంతా కలసి కబీర్ విషయంలో గురువుగారి దగ్గర కొన్ని షరతులు అంగీకరింప జేశారు. కబీర్ పూజా గృహంలోకి, వంటశాలలోకి అడుగు పెట్టరాదని. వారి అపరిపక్వ మనసు తెలిసిన గురువుగారు, కాలాంతరంలో వారే తెలుసుకుంటారులెమ్మని తలచి దానికి అంగీకరించారు.

కబీర్‌కు ఆశ్రమంలో వంట పాత్రలు శుద్ధిచేసే పనిని అప్పజెప్పారు. కబీర్ తనకు అప్పజెప్పిన పనిని ఎంతో శ్రద్ధతో నిర్వహించేవాడు. తోటి శిష్యులకు ఇతని పొడ అసలు గిట్టేదికాదు. ఎలాగైనా సరే గురువుగారితో చెప్పి అతనిని బయటకు పంపించేయాలని, కబీర్‌లో లోపాన్ని వెతికి పట్టాలని, నిరంతరం శిష్యులంతా ప్రయత్నించేవారు.

పైకి ఎంతో శుచిగా, శుభ్రంగా వుంటూ, మనసు లోపల ఇంత మురికిగా, అపవిత్రంగా వుంటున్న వారిని చూసి కబీర్ ఎంతో బాధ పడేవాడు. ఈ శిష్యులకు బాహ్యశుద్ధి వుందిగాని, అంతరంగిక శుద్ధి లేదని తెలుసుకున్నాడు. బాహ్యశుద్ధి అంతఃశుద్ధికి దారితీయాలి. అసలు ప్రధానం అంతరంగం నిర్మలంగా వుండటమే. అంతరంగం నిర్మలమైనప్పుడు మాత్రమే ఆత్మదర్శనం కలుగుతుంది. ఇంతటి ముఖ్యమైన ఈ అంతశ్శుద్ధిని ఈ శిష్యులు నిర్లక్ష్యం చేయడం చూసి కబీర్ చాలా బాధపడిపోయాడు. పాపం! వీరి జీవితాలు వ్యర్థమై పోతున్నాయి కదా! అని బాధ పడ్డాడు. అందుకే ఆ శిష్యులకు వివేకం

కలిగించాలని అనుకున్నాడు. కబీర్ ఆ రోజు పాత్రలను బయట అంతా శుభ్రపరచాడు. కానీ, లోపల మాత్రం శుభ్రం చేయకుండా అలాగే వుంచేశాడు. కబీర్‌లో లోపాన్ని చూడటానికే ప్రయత్నించే ఈ శిష్యులందరికీ ఈ పని చాలా ఆనందాన్ని కలిగించింది. ఇహ కబీర్ మన చేతికి చిక్కాడు కదా! గురువు గారికి చెప్పి ఇతనికి ఉద్వాసన చెప్పించడం చాలా సులువు! అని అనుకున్నారు.

వారంతా కలసి గురువుగారి దగ్గరకు వెళ్ళి ఆ పాత్రలు చూపించారు. 'మీ ప్రియ శిష్యుని పనితనం చూడండి ఎలా ఉందో! అన్య మతస్థుడిని చేర్చుకోవద్దంటే వినలేదు మీరు. ఇప్పుడు చూడండి మన శుచీ శుభ్రతలను ఎలా మంటగలిపాడో! ఇలాంటి శిష్యుడిని వెంటనే ఆశ్రమంలో నుంచి బయటకు గెంటేయండి. లేకపోతే మేమంతా ఆశ్రమం విడిచి వెళ్ళిపోతాం!' అని చెప్పారు. ఆ పాత్రలను చూసి గురువుగారు కూడా చాలా ఆశ్చర్యపోయారు! కబీర్‌ను పిలిపించి 'ఏమిటిది? ఇలాగేనా పాత్రలు శుభ్రం చేసేది? బయట శుభ్ర పరిచావు. లోపల మాత్రం అలాగే వుంచేశావు?' అని అడిగారు.

కబీర్ నమస్కరించి, 'గురుదేవా! క్షమించాలి. ఇలా కావాలనే చేశాను. ఈ శిష్యులంతా పైకి మాత్రం స్నానం - పూజ - జపం-మడి లాంటి శుచి కృత్యాలెన్నో చేస్తున్నారు. బయటకి మాత్రం చాలా శుభ్రంగా శుచిగా వుంటున్నారు. కాని, లోపల అంతరంగంలో, చిత్తంలో అసూయ, ఈర్ష్య, ద్వేషం, అసహనం, కోపం - ఇలాంటి మురికితో అశుచిగా వుంటున్నారు. అంతరంగాన్ని ఏ మాత్రం శుభ్రం చేసుకోవటం లేదు. లోపల శుభ్రంగా లేకపోతే, బయటకి ఎంత శుభ్రంగా వున్నా, ఈ పాత్రలు ఎలా పనికి రావో, అలాగే చిత్తం శుచిగా లేకుండా, దేహం మాత్రం శుభ్రంగా వుంటే ఆ మనుషులు కూడా ఆత్మజ్ఞానానికి పనికిరారు. వీరంతా సర్వస్వం త్యాగం చేసి, ఇక్కడికి వచ్చింది చిత్తాన్ని శుద్ధి చేసుకోవడానికే కదా! మరి ఆ చిత్తమే మలినంగా వుంటే, వారి ఈ శిష్యరికం ఎందుకు?' అంటూ వివరించాడు.

ఆ మాటలు విని గురువుగారు ఎంతో ఆనందించారు. మిగతా శిష్యులను మందలించి, బుద్ధిగా వుండమని హెచ్చరించారు. నాటి నుండి ఆ శిష్యులు కబీరును అసహ్యించుకోవటం మానివేశారు.

# రామాయణంలో స్త్రీ పాత్రలు

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## కౌసల్య

ఆ పరిపూర్ణ ధర్మాత్ముని ధర్మము పేరుతో వాగ్బంధనమైన కౌసల్యామాత స్వస్తివాక్యం పలుకక తప్పలేదు. సకల చరాచరకోటిని పేరుపేరునా పిలిచి తన పుత్రుని వనవాసకాలములో కాపాడమని అభ్యర్థించింది కౌసల్య. మంగళాశాసనము ఆమె ఆత్మ శక్తికి ప్రతిరూపం. చివరిగా ఒక్కమాట అన్నది. '***సర్వలోక ప్రభు బ్రహ్మభూత భర్తా యే చ శేషాస్సు రాస్తేతు తధర్మయితు రక్షం తు వనవాసినః***.

సర్వలోక ప్రభువు బ్రహ్మ సర్వభూతపతియైన సర్వేశ్వరుడు సర్వశక్తి సంపన్నులైన ఋషులు, ఇక నాస్తుతికి మతికి యందక మిగిలి వున్న అమరులు, వనవాసియైన నా కుమారుని రక్షించెదరుగాక! అందరినీ మేల్కొలిపే ఆత్మశక్తి. కౌసల్యామాతకున్నది. వృత్రాసురుని చంపిన దేవేంద్రుని ఆశీస్సులు నీకు శుభమును చేకూర్చుగాక! అమృతము తేవడానికి గరుత్మంతుడు వెళ్ళేటప్పుడు వినత యిచ్చిన ఆశీస్సులు నీకు లభించుగాక! దేవాసుర సంగ్రామంలో దేవతలు పొందిన ఆశీస్సులు నీకు లభించుగాక. వామనావతారములో త్రివిక్రముడు ప్రకాశించడానికి అదితి యిచ్చిన మంగళాశీస్సులు నీకు లభించుగాక! పూర్వజన్మ స్మృతిపథంలో మెదిలి చెప్పి వుంటుంది. ఎందుకంటే ఆ అదితి తానే కదా. ఆమె మంగళాశాసనమే వనవాస కాలంలో రామునకు అంగరక్షా కవచమైనది.

ఇక రామునితోపాటు సీత కూడా అత్తగారి అనుజ్ఞ కోరింది వనవాసం చేయడానికి. ముద్దుల కోడలిని దగ్గరగా తీసుకుని ముచ్చటగా మూడు మాటలు చెప్పింది కౌసల్య. 'ఇంతవరకూ నా పుత్రుడు రాజకుమారుడు, ధనవంతుడు. ఇక మీదట వనవాసి. నీవు నీ భర్తను చులకనగా చూడకూడదు. స్త్రీణాం పవిత్రం పతిర్లోకే విశిష్యతే. స్త్రీలకు పరమ పవిత్రమైన విశిష్ఠ వ్యక్తి పతి. పతికి బాధాకరంగా ప్రవర్తించకూడదు. అన్ని సర్దుకుంటూ, వనవాసం చేసి, మా రామయ్యతో తిరిగి రా.' సీతమ్మ అత్తగారిమాట శిరసావహిస్తానని వాగ్దానం చేసింది.

సర్వభూత హితుడైన, తన వరాలమూటయైన తనయునకు దూరంగా వుండలేనని విలపించటం మాతృమూర్తికి సహజ లక్షణం. సాక్షాత్తు శ్రీమన్నారాయణమూర్తికి జన్మనిచ్చిన మహనీయ మాతృమూర్తిగా, రఘువంశపు దొడ్డ ఇల్లాలుగా, కౌసల్య మాననీయురాలు, ప్రశంసనీయురాలు.

-సశేషం

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**సెప్టెంబర్ 2019**

2 సోమ - వినాయక చవితి - ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

11-9-19 నుండి 15-9-19 శ్రీ మాతాజీవారి సత్సంగ సమావేశాలు.

13 శుక్ర - భాద్రపద పౌర్ణమి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

24 మంగళ - శ్రీగురుదశమి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

**అక్టోబర్ 2019**

6 ఆది - దుర్గాష్టమి - ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ.

7 సోమ - మహర్నవమి -

8 మంగళ - విజయదశమి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

13 ఆది - ఆశ్వీయుజ పౌర్ణమి - ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ

23 బుధ - శ్రీగురుదశమి - సా॥ 5-30 గం. శ్రీసద్గురుపాదపూజ.

26 శని - నరక చతుర్దశి

27 ఆది - అమావాస్య - దీపావళి - ఉదయం 11గం. శ్రీసద్గురుపాదపూజ

## స్వామి దయానంద సరస్వతి

- మురళీ

స్వామి దయానంద సరస్వతి 1824 ఫిబ్రవరి 12న అప్పటి సౌరాష్ట్రలోని మోర్వి ప్రాంతంలో జన్మించారు. వారి అమృత వాక్కులు -

విద్ అనే పదం జ్ఞానాన్ని సూచిస్తుంది. అందులో నుంచి వచ్చినవే వేదాలు. అవి జ్ఞాన దీపాలు. విజ్ఞాన నిధులు. వేదాలు మానవాళికి లభించిన అద్వితీయ కానుకలు. మనిషిలో సృజనాత్మక శక్తి శాఖోపశాఖలుగా విస్తరిస్తున్నప్పుడు భగవంతుణ్ణి విగ్రహానికే పరిమితం చేసిన మనిషి, అణువణువులో సర్వాంతర్యామిగా వున్న పరమాత్మను చూడగలిగే శక్తిని కోల్పోయాడు, గుణవిభజన తప్ప మనుష్యుల మధ్య అంతరాలేవీ వుండవన్న ప్రాధమిక సత్యాన్ని విస్మరించాడు. అప్పటి వరకు వసుధైక కుటుంబంగా వున్న మానవ సమాజం బహు శాఖలుగా విడిపోయింది. అటువంటి సమయంలో జనోద్ధరణ కొరకు అవతరించారు శ్రీ దయానంద సరస్వతి స్వామి.

జీవులందరూ ఆత్మస్వరూపులైనప్పుడు, వారిలో ఎక్కువ తక్కువలు ఎలా వుంటాయి? వేద మూలాలకు వెళ్ళాలి, వేదాలే నిజమైన జ్ఞాన గనులు. అవి అందరూ చదవాలి. ఇతరులకు బోధించాలి. ప్రతిమనిషి సత్యాన్ని స్వీకరించి, అసత్యాన్ని విసర్జించాలి. అతడి ప్రతి చర్య న్యాయ బద్ధంగా, ధర్మ బద్ధంగా, నిజాయితీగా వుండాలి. అందరితో ప్రేమాస్పదంగా వ్యవహరించాలి. వ్యక్తిగత స్వార్థం విడనాడి సమాజం మేలుకొరకు పాటుపడాలి. ఆధ్యాత్మిక రంగం పురోగమించేలా కృషిచేయాలి. ఆత్మవిద్యను అందరికీ అందేలా చేయాలి. నిజాయతీ, అకుంఠిత దీక్షా దక్షతల వలన చేపట్టిన ప్రతి పనీ విజయవంతం అవుతాయి. సచ్ఛీలం, కులమతాలకు అతీతమైన సోదరభావం, ఆధ్యాత్మిక ప్రగతి, దేశభక్తి అలవరచుకోవాలి.

నవ సమాజ నిర్మాణానికి పునాదిగా ఆయన 1875 ఏప్రియల్ 10వ తేదీన 'ఆర్యసమాజ్'ను స్థాపించారు. దయ, ఆనందం, సరస్వతి అనే మూడు పేర్లకు ఏకైక ప్రతిరూపం శ్రీ దయానంద సరస్వతి స్వామి, అందరికీ ప్రాతఃస్మరణీయులు.

## మార్పు - పాలూరి కాళీ ప్రసాద్

మనం ప్రతిరోజూ వింటూ వుంటాం - లోకమంతా మారిపోయింది. మా రోజుల్లోనే చాలా బాగుండేది. ఇప్పుడు అప్పటిలా దుస్తులు వేసుకోవటం లేదు. అప్పటి భాష మాట్లాడటం లేదు. అప్పటి తిండి తినడం లేదు. అప్పటిలా ఇంట్లో వుండటం లేదు. ఇలా రకరకాలుగా పాత కాలమంతా స్వర్ణయుగమని, ఇప్పటివాళ్లకి పోయేకాలము అన్నట్లుగా కొంతమంది మాట్లాడుతూ వుంటారు. అయితే మనం ఇంకొకటి కూడా అప్పుడప్పుడు వింటూ వుంటాం. CHANGE IS THE ONLY CONSTANT THING IN THIS WORLD అని. అంటే మార్పు ఒక్కటే ఈ ప్రపంచంలో శాశ్వతమైనది అని.

నిజానికి ఏ మార్పు లేకుండా వుండేది సకల చరాచర సృష్టిలో కూటస్థ చైతన్య పరబ్రహ్మ రూపంలో వుండే ఆ పరమాత్మ వస్తువు ఒక్కటే. ప్రపంచం అంతా నిత్యం మారిపోతూ వుండేదే. యద్దృశ్యం తన్నశ్యం. ఏది కనబడుతుందో అది మాయమైపోతుంది. ఒకప్పుడు పెద్ద కుటుంబాలలో అందరూ ఒకే ఇంట్లో జీవిస్తూ కనబడే వారు. అది మాయమై చిన్న కుటుంబాలు వచ్చాయి. కొన్నాళ్లకు ఇవి కూడా మాయమైపోతాయి. ఒకప్పుడు ఎవరింట్లో వారు వుంటూ ఏ శుభకార్యాలకో, అశుభకార్యాలకో ఒకసారి ప్రయాణం చేసేవారు. ఇప్పుడు అడుగు బయట పెడితే ఎక్కడ చూసినా ప్రయాణాలు చేసే జనమే విపరీతంగా కనిపిస్తున్నారు. కొన్నాళ్లకి ఇది కూడా మారిపోతుంది, ఇంకొకటి వస్తుంది. ఒకప్పుడు ఉత్తరాలు వ్రాసుకునేవారు. ఇప్పుడు SMS, WhatsApp Messages వచ్చాయి. మరి కొంతకాలానికి ఇది కూడా మారిపోయి మరొకటి వస్తుంది. ఒకప్పుడు ఇంట్లో ఆడవాళ్ళు అందరూ కలసిమెలసి ఇంటిపని, వంట పని చేసుకునేవారు. ఇప్పుడు ఎవరికివారు తలోగదిలో కూర్చుని వారికిష్టమైన టి.వి సీరియల్స్ చూసుకుంటున్నారు.

ఇలా ఒకటి మారి ఇంకొకటి రావడం లోకరీతి. ఇందాక చెప్పుకున్న మార్పులేని పరబ్రహ్మమే అవతారం ధరించి వచ్చినప్పుడు ఆయన శరీరంలోనూ మార్పులొస్తున్నాయి. చివరికి కనిపించకుండా పోతోంది. అంతెందుకు? రామావతార సమయానికి, కృష్ణావతార

సమయానికి వ్యవహార శైలిలో ఎంతో మార్పు వచ్చింది! మార్పును స్వాగతిస్తూనే ఇలా నిత్యమూ మారిపోతూ వుండే ప్రపంచం వెనుక మారకుండా వుండి సమస్తాన్ని నడిపించే శక్తి ఒకటి వున్నదని గుర్తించడమే మనం చేయవలసింది. అప్పుడే మనం ఈ మార్పులను హుందాగా స్వీకరిస్తూ, వాటి వలన ఉద్వేగానికి గురికాకుండా స్థితప్రజ్ఞతను చూపగలుగుతాం.

అసలు ఈ ప్రపంచంలోని నిరంతరం మారిపోయే స్వభావాన్ని అంగీకరించలేక పోతున్నామంటే సాధన చతుష్టయ సంపత్తిలో మొట్టమొదటిదైన నిత్యానిత్యవస్తు వివేకం మనకింకా అలవడ లేదన్నమాట. ఈ ప్రపంచంలో మనం చూసే ఏ ఒక్కటీ నిత్యం కాదు. ప్రతిదీ మారిపోయేదే అని, పరమాత్మ ఒక్కడే మార్పులేని నిత్య సత్య స్వరూపుడని ముందుగా మనం రూఢిగా తెలుసుకుంటేనే ఇహలోకంలో, పరలోకంలో కనిపించే సుఖభోగాలన్నింటిపైన వైరాగ్యం - ఇహాముత్రార్థ ఫలభోగవిరాగం - అనే రెండో సాధన సంపత్తి మనకు అలవడుతుంది. కాబట్టి కొత్తొక వింత పాతొక రోత అనడం ఎంత తప్పో పాత అతా మంచి, కొత్త అంతా చెడు అనుకోవడం కూడా అంతే తప్పు. మార్పు హుందాగా స్వీకరిస్తూ, ప్రతిదానిలో మంచిని గ్రహిస్తూ, ఆచరిస్తూ, చెడును వదిలేస్తూ ముందుకు సాగినప్పుడే సాధన కూడా ముందుకు సాగుతుంది. మార్పును స్వీకరించలేనప్పుడు ప్రాపంచికంగా, ఆధ్యాత్మికంగా కూడా బావిలో కప్పల్లాగా ఎక్కడివాళ్ళం అక్కడే వుండిపోతాం.

## శ్రీమాతాజీ ఆశ్రమేతర కార్యక్రమాలు

**సెప్టెంబర్ 2019లో .........**

11-9-19 నుండి 15-9-19 హైదరాబాద్ శాఖలో సత్సంగ సమావేశాలు.

17-9-19 - 24-9-19 వరకు పాలకొల్లు క్షీరారామములో సప్తాహము. హరేరామ సప్తసప్తాహములలో ఇది అయిదవ సప్తాహము.

24-9-19 - సప్తాహమునకు మంగళహారతి.


శ్రవణం
మధుప
మహారాజా! ఈ
పుర్రెల కథేమిటో
ఎవరైనా చెప్పండి.
లేదా మీ రాజ్యాన్ని
నాశనం చేస్తాను.
1
మంత్రిగారూ!
ఈ పుర్రెల
రహస్యమేమిటో
కనిపెట్టి
మీరైనా ఈ
రాజ్యాన్ని
కాపాడండి.
2


చిత్తం మహారాజా! ఒక ఇనుప చువ్వ తెప్పిస్తే అలాగే చేస్తాను.
3
గురువులు చెప్పిన మంచి మాటలను ఈ చెవితో విని ఆ చెవితో వదలివేసే యితడు అధముడు.
4


గురువులు చెప్పిన
మంచి మాటలను
చెవితో విని నోటితో
మరొకరికి చెప్పగలిగిన
యితడు మధ్యముడు.


గురువులు చెప్పిన
మంచి మాటలను
చెవితో విని
హృదయంలో
పదిలపరచుకొని
ఆచరణలో పెట్టగలిగిన
యితడు ఉత్తముడు.


మీ మంత్రిగారి తెలివి
అద్భుతం మహారాజా!
నేను ధర్మదేవతను.
ఇటువంటి మంత్రి ఉన్న
మీ రాజ్యం
సుఖశాంతులతో
వర్ధిల్లుతుంది.
7


గురుబోధను శ్రద్ధగా
విని, మనసులో
పదిలపరచుకొని,
మాటిమాటికి
మననం
చేసుకుంటూ
ఆచరణలో
పెట్టుకొన్న శిష్యుడే
మోక్షానికి అర్హుడు.
8

# సంత్ దేవీదాస్

- రావి. శోభ

గుజరాత్ రాష్ట్రం లోని ఒకచిన్న గ్రామం అది. వ్రజ వనితలు కొందరు పాలకడవలను తలపై వుంచుకుని, ప్రక్కవూరికి పయనమై వెళ్ళి పోతున్నారు. వారు నడిచే దారిలో కొండ దగ్గర ఒక చిన్నారి సాధువు ధ్యాన నిమగ్నుడై కనిపించాడు. లేత వయస్సులో ధృవునిలాగ, ప్రహ్లాదునిలాగ భక్తి భావనతో అలరారుతున్న ఆ బాలయోగిని గమనిస్తూ ఆ వనితలంతా ఆనందించారు. అందరికన్నా మిన్నగా మురిసిపోయింది వారిలో ఒకతె అయిన రాణీబాయి. చిరకాలంగా సంతానం లేని ఆమె మనస్సులో మాతృప్రేమ పొంగిపోయింది. గబగబ ఆ సాధువు దగ్గరకు వెళ్ళి, పలకరించింది. నిశ్చల ధ్యానంలో వున్న అతనిని కనులు తెరిచి ఒక్కసారి చూడమని ప్రార్థించింది. కాని అతను కనులు తెరవలేదు. నిరాశపడినా ఊరటపరచుకుని 'పోనీ, నీ దగ్గర వున్న ఈ పాత్రలో కాసిని పాలు పోస్తున్నాను. త్రాగు నాయనా!' అని వెళ్ళిపోయింది.

సరాసరి ఇంటికి వెళ్ళి రాణీబాయి తన భర్తతో జరిగినదంతా చెప్పింది. మనకో కొడుకు వుండి వుంటే ఈ పాటికి ఆ వయస్సులో వుండేవాడు కదా అని నిట్టూర్చింది. ఆ రాత్రి పెద్ద గాలివాన వచ్చింది. ఆ బాల సాధువు ఆరు బయట ఏం తడిసిపోతున్నాడో అని ఆ రాణీబాయి మనస్సు తల్లడిల్లిపోయింది.

మరునాడు మళ్ళీ పాలకడవతో బయలుదేరిన ఆమెను, ఆమె భర్త రాత్రి వర్షం వల్ల ఏరు పొంగిపోయి వుంటుందని, వెళ్ళవద్దని ఎంత వారించినా వినకుండా బయలుదేరింది. దారిలో నది దాటటానికి వచ్చినప్పుడు 'ఓ నదీమ తల్లీ! నువ్వు కూడా స్త్రీవే కదా! నీ సంతానం కోసం నువ్వు ఎలా జలధారలు పొంగిస్తున్నావో, అలాగ నా బిడ్డ వంటి ఆ బాల సాధువు కోసం పాలను తీసుకువెడుతున్న నా ప్రేమను గమనించి, నాకు దారినివ్వు' అని ప్రార్థించింది. ఆ తల్లి ప్రేమ ప్రకృతిని సైతం వశపరచుకున్నది. మోకాలిలోతు అయిన నదిని దాటివెళ్ళి ఆమె ఆ బాల సాధువు దగ్గరకు చేరింది.

'నీ కోసం పాలు తెచ్చాను నాయనా! ఒక్కసారి నన్ను 'అమ్మా!' అని పిలచి. ఈ పాలు స్వీకరించు' అంటూ అలమటించే ఆ

మాతృహృదయ ఘోష ఆ సాధువు కళ్ళు తెరిపించింది. నోరారా 'అమ్మా!' అని పిలిచి, ఆ తల్లి ఇచ్చిన పాలు త్రాగి ఆమె కోరిక నెరవేర్చాడు.

ఆ తల్లి వెళ్ళిన తరువాత కూడా ఆ 'అమ్మ' అనే పదానికి బంధింపబడిన అతని మనస్సును సరిచేసేందుకు సద్గురునాధుడు శ్రీ దత్తాత్రేయుడు అతని కనుల ముందు ప్రత్యక్షమై, 'నువ్వు మమకారానికి లోనై మాయలో పడిపోయావు కనుక నువ్వు ఆ తల్లి గర్భవాసాన అవతరించు. అదీ లోక కళ్యాణార్థమే. ఇది నీకు నా అనుగ్రహమే' అని శిష్యుని ఆజ్ఞాపించి, సద్గురుదేవులు అంతర్ధానమయ్యారు.

ఆ తరువాత రాణీబాయి వచ్చి చూస్తే, ఆ బాల సాధువు కనబడలేదు. కాని ఒక రాత్రివేళ ఒక కాంతి పుంజం ఆ గురుమూర్తి శాసనం ప్రకారం వచ్చి రాణీబాయి గర్భంలో ప్రవేశించింది. రాణీబాయి గర్భవతి అయింది. ఇద్దరు మగ బిడ్డలను కన్నది. ఆ తరువాత కాలం అతివేగంగా గడిచిపోయింది. ఒకనాడు ఒక సాధువు వారింటికి వచ్చి, ఇద్దరిలో పెద్దవాడైన దేవలుని చూస్తూ 'వీడు భోలా నాధుని నుదుట విభూదిగా ప్రకాశిస్తాడు సుమా!' అని చెప్పి సాగిపోయాడు.

- సశేషం

గమనిక

***హరేరామ నామ పంచమ సప్తాహము***

***క్షీరారామం, పాలకొల్లులో***

***ది.17-9-19 నుండి 24-9-19 వరకు జరుగును.***

***కార్యక్రమము తేదీలలో మార్పును***

***గమనించగలరు!***

## శ్రీ బాబూజీ మహరాజ్ అనుగ్రహముతో
## శ్రీ చంద్ర కాళీ ప్రసాద మాతాజీ వారి పర్యవేక్షణలో జరుగనున్న 'హరేరామ నామ సంకీర్తన, సత్సంగ సప్త సప్తాహాలు'

పైన వివరించిన కార్యక్రమాలు శ్రీఅన్నవరం శ్రీ సత్యదేవుని సమక్షంలో ప్రారంభమై, పంచారామాలలో సప్తాహములు చేసుకుని చివరిగా శ్రీకాళీవనాశ్రమంలో సంపూర్ణం చేయబడతాయి. ఈ విషయం భక్తులందరికి కరపత్రములు (పేంప్లెట్స్) ద్వారా తెలియపరచటమైనది.

కార్యక్రమ వివరములు : తె జా 4 గం.లకు సుప్రభాతం; 4గం 30 ని.లకు ప్రార్థన; 9గం.లనుండి 10 గం.ల వరకు శ్రీశ్రీనివాస రామానుజదాసు గారి ప్రవచనము;11 గం.లకు మరియు సాయంత్రం 6 గం.లకు శ్రీ మాతాజీ మరియు మహాత్ముల అభిభాషణము ఉంటాయి. ఈ సప్తాహాలలో అఖండ హరేరామ నామ సంకీర్తన శ్రీ శివాజీ, కామేపల్లివారి ఆధ్వర్యంలో జరుగును.

సప్త సప్తాహముల వివరములు : 1. ది.23.3.2019 నుండి ది,30.3.2019 వరకు అన్నవరం శ్రీ సత్యన్నారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ; *2. ది. 24.04.2019 నుండి ది. 01.05.2019 వరకు చాళుక్య కుమారారామం, శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత భీమేశ్వర స్వామి, సామర్లకోట;* 3, ది. 20.05.2019 నుండి ది.27.05.2019 వరకు భీమారామం, మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం ద్రాక్షారామం ; 4. ది.05.08.2019 నుండి ది.12.08.2019 వరకు సోమారామం, ఉమాసోమేశ్వర జనార్ధనస్వామివార్ల దేవస్థానం భీమవరం; ***5. ది.17.09.2019 నుండి ది.24.09.2019 వరకు క్షీరారామం, శ్రీ పార్వతీ సమేత క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, పాలకొల్లు;*** 6.ది.18.10.2019 నుండి ది.25.10.2019 వరకు అమరారామం, శ్రీ బాలా చాముండేశ్వరి సమేత శ్రీ అమరేశ్వరస్వామి ఆలయం ప్రాంగణం అమరావతి; మరియు 7. ది.15.11.2019 నుండి ది.22.11.2019 వరకు శ్రీగురు ఆరామం, శ్రీ కాళీవనాశ్రమం (నంబూరు)లో నిర్వహించబడును.

భక్తులందరూ బహు సంఖ్యాకంగా విచ్చేసి, ఈ కార్యక్రమాలను జయప్రదం చేయమని ప్రార్థిస్తున్నాము. భారీ ఎత్తున జరిగే ఈ కార్యక్రమాలు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినవి. కావున భక్తులు ఈ విషయాన్ని గుర్తించి, ధన రూపంలోను, అమూల్యమైన సేవలరూపంలోను తమ సహాయ సహకారాలను అందించమని భక్తులను ప్రార్థిస్తున్నాము. భక్తులు ఇచ్చే విరాళాలకు ఐ.టి యాక్ట్ 80 జి రాయితి లభిస్తుందని తెలియజేస్తున్నాము.

పూర్తి వివరాలకు ట్రస్ట్ ఆఫీస్ 0863 - 2293564;
కె.మురళీమోహన వర్మ సెల్ - 93983 34345 మరియు
కుమార స్వామి రాజా సెల్ - 93465 35357లను సంప్రదించగలరు.

# ప్రజ్ఞానం బ్రహ్మ

(శ్రీ మాతాజీ ప్రసంగాల నుండి) -రమణ ప్రసాద్

ఈ రోజు ఆంగ్లమానం ప్రకారం సంవత్సరాది. Happy New Year- అన్నమాట. మనం ఎప్పుడూ హ్యాపీయే. ప్రపంచంలో మనం - ఇది నాకు ఇష్టం; నాకు ఇలా చేస్తే సంతోషం; ఇది నాకు ఇష్టం లేదు అంటాం. మన అనుభవాలు సుఖ దుఃఖాల మిళితం అయి ఉంటాయి. మనం తీసుకునే ప్రసాదాన్ని పదార్థ దృష్టితో చూడరాదు. ప్రసాద దృష్టితో చూడాలి. అప్పుడు అది కొంచెం తిన్నా మనకి సంతృప్తి కలుగుతుంది.

మన బుడ్డోడు(బాల కృష్ణుడు) గోపికల మధ్య, గోపబాలుర మధ్య ఎలా సంచరించాడు? అది భగవదృష్టి. అక్కడ శరీర దృష్టి లేదు. మన అంతరాంతరాలలో చూస్తే శ్రీ గురుదేవులు మనతో ఎలా సంచరించారో జ్ఞప్తికి వస్తుంది. మనం వారితో ఆడాము, పాడాము, ప్రయాణాలు చేశాము(నీతో నాట పాటలునుడుల్ నీతోవిహారమ్ములున్...) మనం ఎంతో ఆనందాన్ని అనుభవించాం. ఎన్నో దివ్యానుభవాలను మూట కట్టుకొన్నాం. వాటిని తల్చుకుంటూ ధ్యానంలోకి వెళ్తే ధ్యానం చక్కగా కుదురుతుంది. ఒకసారి తిరుపతికి స్వామివారితో వెళ్ళి 20రోజులు ఉన్నాం. అక్కడ మా కాటేజ్ ఆవరణలో ఉన్న చెట్ల క్రింద కూర్చుని ప్రార్థన, పురాణం, ప్రవచనం, ప్రసాద వితరణ జరిగేవి. శ్రీగురుదేవులు మనతో ఉండి మారని విషయం గురించి విచారణ చేయమని సూచిస్తున్నారు, ఇంకా సాధనలో ముందుకు వెళ్ళాలి అని హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య పూజ్యశ్రీ నిర్మలానందగిరి స్వామివారు ఒక ప్రసంగంలో "అందరూ గురువులవచ్చు గాని సద్గురువులంటే బాబూజీవారు" అన్నారు. వారి అండ దండలు మనకి లభించాయి. వారి కృపా దృష్టిలో మనం ఉన్నాం. మనకి ఎన్నో సేవలు ప్రసాదించారు. వాటిని మనం చేస్తుంటే "బాగా చేశావు" అని ఉత్సాహ పరిచేవారు. భగవన్నామం చేస్తూ ఈ సేవలు చేయమనేవారు.

ఈ సేవలు మనలో ప్రజ్ఞ ఉండబట్టే మనం కర్తవ్యనిర్వహణ చేస్తున్నాం. ఆ ప్రజ్ఞ తొలిగితే ఎంత మహారాజైనాగాని అతని భౌతిక కాయాన్ని తమ పంచలో ఉంచటానికి ప్రజలు ఇష్ట పడరు.

మనం పూజలు చేస్తాం. మనస్సుపెట్టి పూజ చేస్తే మనస్సు ఆనంద పడుతుంది. దాని పై మెట్టు విచారణ నిజమైన ధ్యానం. మనస్సు ఏకాకారవృత్తి పొంది ద్వైతం పోతుంది. మనం విన్నదానిని అనుభవంలో తెచ్చుకోవాలి.

'ఓం కృష్ణాయనమః' అనుకోగానే మనస్సు ఒక రూపం దాలుస్తుంది. కృష్ణుని రూపం ఆయన చేసే మురళీగానం భావనలోకి వస్తాయి. ఆ మురళీగానంలో మనస్సు లయమై మాధవత్వాన్ని పొందుతుంది. మహాత్ములు, సత్పురుషులు మనకు ఆధ్యాత్మిక విషయాలు చెబుతారు. వారిని మనం దేహభావనతో చూడకూడదు. సకల జగత్తుకు ఆధారమైన నా ప్రభువు వారికి భిన్నం కాదు అనే విషయాన్ని గుర్తించాలి.

మనలను ఎవరు నడిపిస్తున్నారు? మన జీవితాలు ఎలా గడుస్తున్నాయి? గురు పరమాత్మ మనలో ఉండబట్టే కదా! ఆ స్వామి మనను ఎప్పుడూ వదలి పెట్టరు. మనమే సుఖ దుఃఖాల ఒరవడిలోపడి ఆయనను మరుస్తున్నాము. ఆ విధంగా ఏ రీతిలో చూసినా మన జీవితములు ధన్యతమములే! అట్టి భగవదనుభూతిని పొందే అవకాశం మనకు స్వామి అనుగ్రహించారు. ఆనుభూతి కళ్ళు తెరిచినా, కళ్ళు మూసినా పొందగలగాలి. అటువంటి గురుదేవుల అనంత కిరణాలలో మనం ఉన్నాం. శ్రీ గురుదేవులు మనందరికీ అఖండ భక్తి వైరాగ్యములను, ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించి కాపాడెదరు గాక! సుఖీభవ!

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా, సెప్టెంబర్, అక్టోబర్ 2019 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

***సెప్టెంబర్ 2019 -*** AS 5983, 6054, 6057, 6058, 6923, 7365, 7595, 7596, 7800 నుండి 7807 మరియు 7809 నుండి 7814, 7816, 7817, 7820, 7821, 7822, 7824 నుండి 7832, 7834, 7835, 7837 నుండి 7857, 7860, 7862 నుండి 7871, 7873, 7874, 7877 నుండి 7895.

***అక్టోబర్ 2019 :*** AS 5708, 6102, 6152, 6336, 6444, 6575, 6867, 6932, 7379, 7377, 7683, 7684, 7896, 7898, 7899, 7900, 7901, 7902, 7904, 7906, 7907, 7909, 7910, 7912, 7913, 7914, 7915, 7916, 7917, 7918, 7919.

# యోగీశ్వరుని ఆశ్రయించిన వారికి యోగముతో పనిలేదు

- గాలి జగదీశ్

భక్తుడైన వానికి సిద్ధులయందు, వాటిని ప్రదర్శించటం యందు ఆసక్తి వుండదు. ఇంద్రియాలను జయించి, మనస్సు భగవంతుని యందే వుంచిన భక్తులకు సర్వసిద్ధులూ అనాయాచితముగానే లభిస్తాయి. ఒకనాడు జ్ఞానదేవుడు, నామదేవుడు తీర్థయాత్రలకై బయలుదేరారు. మార్గ మధ్యంలో యోగి పుంగవుడైన జ్ఞానదేవునికి నామదేవుని గురించి మనస్సులో, 'నామదేవునికి సిద్ధిత్వం ప్రాప్తించినదా? లేదా?' అని ఒక సంశయం కలిగింది. పరీక్షించి చూడాలని అభిలాష కూడా కలిగింది.

జ్ఞానదేవుడు తన యోగశక్తితో నామదేవునిలోని ప్రాణశక్తిని కదిలించి, పిపాసను (దాహం) ప్రకోపింప జేశాడు. అదే సమయంలో అరణ్యంలో దిగటానికి వీలులేని ఒక మంచినీటి బావిని కూడా సృష్టించాడు. తనకు కూడా చాలా దాహంగా వున్నదని చెప్పి, నామదేవుని ఆ బావి వద్దకు తీసుకు వెళ్ళాడు. కానీ, ఆ బావిలోని నీటిని త్రాగటం ఎలాగో వారికి అర్థం కాలేదు. యోగశక్తిమంతుడైన జ్ఞానదేవుడు వెంటనే ఒక చిలుక రూపాన్ని ధరించి, ఆ బావిలోనికి ఉరికి, నీటిని త్రాగి సంతుష్టుడై గట్టుమీదకి చేరాడు.

'నామదేవుణ్ణి చూసి, 'చూశావా! నా యోగ మహిమ! నీవు కూడా యోగాన్ని నేర్చుకుని వున్నచో ఈనాడు నాలాగా దాహాన్ని తీర్చుకుని వుండేవాడివి. నీ కాలమంతా భక్తిలోనే గడిచిపోయింది' అని జ్ఞానదేవుడు అన్నాడు.

'మహాత్మా! నాకు అట్టి విషయముల యందు ఆసక్తి లేదని మీకు తెలుసు. నారు పోసిన వాడే నీరు కూడా పోస్తాడు. నాకు దప్పికను కలిగించిన వాడే నీటిని సమకూరుస్తాడు. అంతా ఆ పాండురంగని కృప' అని నామదేవుడు సమాధానం చెబుతూ, పరవశించిన హృదయంతో పాండురంగని దివ్యనామాన్ని కీర్తిస్తూ నృత్యం చేయసాగాడు.

ఇంతలో బావిలోని నీరు పైకి ఉబికింది. గట్టు దాటి నీరు ప్రవహిస్తోంది. నామదేవుడు దోసిళ్ళతో నీటిని పట్టుకుని త్రాగి తన దాహాన్ని తీర్చుకున్నాడు. ఈ అద్భుతాన్ని చూసిన జ్ఞానదేవుడు వినమ్రుడై

నామదేవునికి చేతులు జోడించి నమస్కారం చేశాడు.

నామదేవుడు తిరిగి మాట్లాడుతూ, 'మహాత్మా! తమరు యోగిపుంగవులు. యోగ మహిమచేత చిలుక రూపధారులై బావిలోకి ప్రవేశించి, నీటిని పానము చేయగలిగారు. నాకేమో యోగము తెలియదు. భగవద్వియోగములో పరితపించే ఆవేదన, ఆర్తి మాత్రమే తెలుసు. యోగమును ఆశ్రయించి మీరు అట్టి సిద్ధిని పొందారు. యోగేశ్వరుడైన ఆ పరంధాముని ఆశ్రయించిన వారికి సర్వసిద్ధులు అప్రయత్నంగానే సిద్ధిస్తాయి' అన్నాడు.

మానవ జన్మ ఈ ప్రపంచములో భగవత్సాక్షాత్కారానికే గాని, అన్యఫలాలను ఆశించికాదు. అంతేకాక, నిజమైన భక్తుడు పైన చెప్పిన యోగసిద్ధులన్నీ కూడా తన సాధనకు అంతరాయమని కూడా భావిస్తాడు.

## పెదనిండ్రకొలను శాఖలో కార్యక్రమాలు

సెప్టెంబర్ 2019

2 సోమ - వినాయక చవితి - సాయంత్రం 5గం. లకు శ్రీసద్గురు పాదపూజ

13 శుక్ర - భాద్రపద పౌర్ణమి - సాయంత్రం 5గం. లకు శ్రీ సద్గురు పాదపూజ.

24 మంగళ - శ్రీగురుదశమి - సాయంత్రం 5గం. లకు శ్రీసద్గురు పాదపూజ.

అక్టోబర్ 2019

5 శని - మూలా నక్షత్రం - సరస్వతీపూజ.

6 ఆది - దుర్గాష్టమి

7 సోమ - మహర్నవమి

8 మంగళ - విజయదశమి

13 ఆది - ఆశ్వీయుజ పౌర్ణమి - సాయంత్రం 5గం. లకు శ్రీసద్గురుపాదపూజ

23 బుధ - శ్రీగురుదశమి - సాయంత్రం 5గం. లకు శ్రీసద్గురుపాదపూజ.

26 శని - నరక చతుర్దశి

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**సెప్టెంబర్ 2019**

2 సోమ - వినాయక చవితి - తె.జా 5-30ని॥ శ్రీసద్గురుపాదపూజ, ఉదయం 11గం. సామూహిక గణపతిపూజలు, భక్తసమారాధన.

5 గురు - ఉపాధ్యాయ దినోత్సవం.

13 శుక్ర - భాద్రపద పౌర్ణమి - శ్రీ సద్గురుపాదపూజ.

24 మంగళ - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

27 శుక్ర - మాసశివరాత్రి.

28 శని - అమావాస్య

29 ఆది - శ్రీ శరన్నవరాత్రి ప్రారంభం.

**అక్టోబర్ 2019**

5 శని - మూలా నక్షత్రం - సరస్వతీపూజ

6 ఆది - దుర్గాష్టమి - శ్రీజగన్మాత సామూహిక కుంకుమ పూజలు.

7 సోమ - మహర్నవమి

8 మంగళ - విజయదశమి. శ్రీజగన్మాత సామూహిక కుంకుమ పూజలు. నామకరణములు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసములు జరుగును.

9 బుధ - ఏకాదశి - ఏకాహం, దీక్షావిరమణ, అక్షతలు, జగన్మాత నగరోత్సవం, రాత్రి 7-30ని॥లకు శ్రీ సద్గురుపాదపూజ.

13 ఆది - ఆశ్వీయుజ పౌర్ణమి - శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన. శ్రీమాతాజీవారి జన్మదిన మహోత్సవం.

23 బుధ - శ్రీగురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

26 శని - నరక చతుర్దశి - మాసశివరాత్రి - సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ.

27 ఆది - అమావాస్య - దీపావళి - శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన. రాత్రి 8గం.లకు టపాకాయలు కాల్చటం.

31 గురు - నాగుల చవితి. కార్తీక శుద్ధ చవితి నుండి నవంబర్ 8 శుక్ర - వరకు ప్రతిరోజూ ఉదయం శ్రీరామలింగేశ్వర స్వామివారికి పంచామృతములు, నవరసాలతో ఏకాదశ రుద్రాభిషేకములు, లక్షబిల్వార్చన.

# బజారు పని

(శ్రీబాబూజీ చెప్పిన కథ)

వెంకయ్యగారు తన కుమారులు రాజు, రంగడు ఇద్దరినీ పిలిచి, బజారుకు వెళ్ళి అర్జెంటుగా షరాబు కొట్లో కుదువ పెట్టిన వెండిగ్లాసు తాలూకు పైకం చెల్లించి, గ్లాసు విడిపించుకు రమ్మనమని, దారిలో బజారులో అవీ ఇవీ చూస్తూ కాలక్షేపం చేయవద్దని, వెంటనే పని ముగించుకుని తిరిగి రమ్మనమని, తనకు రైలు సమయం అయిపోతోందని వందసార్లు హెచ్చరించి మరీ పంపించాడు పిల్లలిద్దరినీ.

రాజు రంగడి చెయ్యిపట్టుకుని నడుస్తున్నాడు. డబ్బు పెద్దవాడైన రాజు జేబులో వుంది. దారిలో రంగడు అన్నయ్యా! అటు చూడు అంటూ దారిలో మిఠాయికొట్టు, బొమ్మలకొట్టు దగ్గర ఆగి చూడాలని రంగడు ప్రయత్నించాడు. కాని రాజు సాగనివ్వలేదు. ఇంక కాస్త దూరం నడిస్తే చాలు షరాబు కొట్టు వస్తుంది. కాని సందు చివరకు వచ్చేసరికి పెద్ద పిల్లవాడైన రాజు కాళ్ళు కూడా ఆగిపోయాయి. అక్కడ ఒక గారడీవాడు తమాషాలు చేసి చూపిస్తున్నాడు. 'చూడండి! బాబూ! చూడండి! పాము, ముంగిస ఆట! ..... ' అంటూ ఏవో తమాషాలు చేసి చూపిస్తున్నాడు. రంగడు రాజు కూడా భూమికి కాళ్ళు అతుక్కుపోయి, నోరు వదిలేసి ఆ వింత చూస్తూ అక్కడే ఆగిపోయారు. ఇంతలో ఎవరో రాజు జేబులో డబ్బు కొట్టేశారు. డబ్బు పారేసుకుని, ఏడుస్తూ ఇంటికి చేరిన పిల్లలిద్దరినీ వెంకయ్యగారు రెండు బాదేసరికి ఇద్దరూ గట్టిగా ఏడవడం మొదలు పెట్టారు. ఆయన ఇంటి ముందునుండే వెడుతున్న సదానంద స్వామి వారు, లోపలికి వచ్చి, విషయం తెలుసుకుని, వెంకయ్యగారిని మందలిస్తూ 'పిల్లలిద్దరూ పసితనంతో తెలియక తప్పుచేశారు. వారిని దండించకండి. వారినే అంత కఠినంగా శిక్షిస్తే మరి భగవంతుడు మిమ్మల్ని ఎంతగా దండించాలి?' అన్నారు. ఉలిక్కిపడిన వెంకయ్యగారు ఏమిటి మీరనేది? అని అడిగాడు. దానికి సమాధానంగా సదానంద స్వామి "వెంకయ్యగారూ! మిమ్మల్ని మీ తండ్రియైన భగవంతుడు శరీరం అనే షరాబుకు కుదువపెట్టిన మీ ఆత్మను విడిపించుకు రమ్మనమని మీకు జ్ఞానమనే ధనాన్ని ఇచ్చి పంపాడు. పంపించేటప్పుడు మిమ్మల్ని విషయ వాసనలనే ఆకర్షణలో పడవద్దని, ఇంద్రియాలనే దొంగలబారిన పడి జ్ఞానమనే రత్నాన్ని పోగొట్టుకోవద్దని చెప్పి మరీ పంపించాడు. కానీ, ఇప్పుడు మీరేం చేస్తున్నారు? కనీసం జ్ఞానమనే రత్నాన్ని పోగొట్టుకున్నాననే విషయం కూడా తెలియనంత మరుపులో విషయసుఖాలనే విపణి వీథిలో తిరుగుతున్నారు. దీనికి మీరు శిక్షార్హులు కారా?' అని ప్రశ్నించాడు. వెంకయ్యగారికి నోటమాట రాలేదు. ఆయన వంచిన తల ఎత్తలేదు.

# చంద్ర గ్రహణం

- మధుప

సూర్యుడికి చంద్రుడికి మధ్యలో భూమి అడ్డుగా వచ్చినప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుందని మనకందరికీ తెలిసినదే కదా! అయితే మన వేదాంత పరిభాషలో సూర్యుడు బుద్ధికి అధిపతి. అందుకే 'ధియో యోనః ప్రచోదయాత్' అని మనం రోజూ ఆయనను ప్రార్థిస్తున్నాము. ఇక చంద్రుడు మన మనసుకు అధిపతి. అలాగే మన దేహం పంచభూతాలతో తయారయినా, అందులో సింహభాగం పృథివీ భూతానిదే. కొంచెం తాత్త్విక దృష్టితో ఆలోచిస్తే, ఆత్మశక్తి వలన మన బుద్ధి ప్రకాశిస్తోంది. ఆ బుద్ధి ప్రకాశాన్ని ప్రతిఫలిస్తూ మనస్సు ప్రకాశించినంత కాలం మనలోని జ్ఞానజ్యోతి మసకబారకుండా మనం వెన్నెలలోనే వుంటాం. ఎప్పుడయితే బుద్ధికి, మనస్సుకు మధ్యలో దేహం అడ్డుగా వచ్చి, ఈ దేహం నేననే భావన మనస్సుకు గట్టిగా పడుతుందో, అప్పుడే మనలో గ్రహణం అనే చీకటి ప్రారంభం అవుతుంది. మన సాధన అంతా ఈ దేహభావనను అడ్డు తొలగించుకుని మనస్సును బుద్ధికి, ఆ బుద్ధిని ఆత్మకు ఆధీనపరచి బ్రహ్మానందామృతమనే వెన్నెలలో ఓలలాడాలనే.

***ఇంద్రియాణి పరాణ్యాహుః ఇన్ద్రియేభ్యః పరం మనః ।***
***మనసస్తు పరా బుద్ధిః యో బుద్ధేః పరతస్తు సః ॥*** (భ.గీ 3/42)

'ఇంద్రియాలు గొప్పవి. ఇంద్రియాల కంటే మనస్సు గొప్పది. మనస్సు కంటే బుద్ధి గొప్పది. ఆ బుద్ధి కంటే గొప్పదై, వీటన్నింటినీ నడిపించేదే ఆత్మ' అని భగవానుడు స్వయంగా సెలవిచ్చారు కదా. అంటే సూర్యుని ప్రకాశాన్ని ప్రతిఫలించి చంద్రుడు ప్రకాశించినా, ఆ సూర్యునికి కూడా ప్రకాశాన్నిచ్చేది భగవంతుడే అయినట్లు

***యదాదిత్యగం తేజం జగద్భాసయతే ఖిలం ।***
***యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకం ॥*** (భ.గీ 15/12)

బుద్ధిని అనుసరించి మనస్సు, దానిని అనుసరించి ఇంద్రియాలు ప్రకాశిస్తున్నా, ఆ బుద్ధికి కూడా ప్రకాశాన్నిచ్చేది ఆత్మవస్తువు అన్నమాట.

మనకు సాధారణంగా భగవద్గీతలోని శ్లోకాలనే ఉదహరించి ఉత్తరాయణంలో మరణించినవారు మోక్షాన్ని పొందుతారని, అదే

దక్షిణాయనంలో మరణించినవారు తిరిగి జన్మిస్తారని చెబుతూ వుంటారు. అయితే భగవానుడు ఏమి చెప్పాడో చూద్దాం. మానవునికి పునరావృత్తిని నివారించే మార్గమొకటి, పునరావృత్తిని కలిగించే మార్గమొకటి వున్నాయి. మొదటి మార్గానికి లక్షణమేమిటంటే '***అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణం***'. ఇందులో అగ్ని, జ్యోతి, పగలు ఈ మూడూ కూడా కాంతివంతమైనవి. ఇక శుక్ల పక్షం, ఉత్తరాయణం చీకటి నుండి వెలుగులోకి చేసే ప్రయాణానికి సూచనలు. శుక్లపక్షం మొదటిలో చంద్రుడు అసలు కనబడక పూర్తి చీకటిగా వుంటుంది. అక్కడి నుండి మెల్లమెల్లగా చంద్రబింబమూ, దాని కాంతి కూడా వృద్ధి పొందుతూ చివరికి పూర్ణిమ వస్తుంది. అలాగే ఉత్తరాయణం మొదటిలో పగలు తక్కువ, రాత్రి ఎక్కువగా వుంటాయి. ఈ ఆరుమాసాలూ గడిచేకొద్దీ పగలు పెరుగుతూ, రాత్రి తగ్గుతూ వుంటుంది. అంటే జ్ఞానియై పూర్తిగా వెలుగులో వున్నవాడు, లేదా చీకటిలో నుండి వెలుగులోనికి అంటే అజ్ఞానము నుండి జ్ఞానానికి ప్రయాణం చేస్తున్నవాడు పునరావృత్తి రాహిత్యాన్ని కలిగించే మార్గంలో వున్నాడన్నమాట.

ఇక రెండవ మార్గానికి లక్షణం ఏమిటంటే, '***ధూమోరాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయణం***'. ధూమం అంటే పొగ. ఇది వెలుగును కప్పివేస్తుంది. అలాగే రాత్రి కూడా చీకటికి సంకేతం. ఇక కృష్ణ పక్షము, దక్షిణాయణం వెలుగు నుండి చీకటిలోకి ప్రయాణాన్ని సూచిస్తున్నాయి. అంటే పూర్తిగా చీకటిలో, లేదా అజ్ఞానంలో వున్నవాడు, అలాగే వెలుగు నుండి చీకటికి అంటే జ్ఞానము నుండి అజ్ఞానమునకు ప్రయాణిస్తున్నవాడు పునరావృత్తి భరితమైన మార్గంలో ప్రయాణిస్తున్నాడన్నమాట. అయితే మనలో చాలామంది ప్రయాణం ఒక సరళరేఖలో వుండదు. నాలుగడుగులు ముందుకి, రెండడుగులు వెనక్కి, మళ్లీ రెండడుగులు ముందుకి, మూడడుగులు వెనక్కి అన్నట్లుగా వుంటుంది. అయితే మనం ఎప్పటికప్పుడు వెలుగువైపు ఎంత ముందుకు వెడుతున్నాము అని సరి చూసుకుంటూ వీలైనంతగా వెనకడుగు వేయకుండా వుంటే అదే పదివేలు.

అలాగే ఒక మార్గంలో సైకిల్ త్రొక్కుతున్నవాడు మధ్యలో కొంత బద్ధకించి త్రొక్కడం ఆపివేసినా, సైకిల్ దానంతటదే కొంత ముందుకు

పోవడం మనకందరికీ అనుభవంలో వున్నదే. అదే తాను వెళ్ళవలసిన మార్గానికి వ్యతిరేక దిశలో ప్రయాణిస్తుంటే మాత్రం ఎంతో శ్రమపడి మరీ తన దిశను మార్చుకుని ముందుకు సాగవలసి వుంటుంది. అందువలన ఎప్పటికప్పుడు మనం వెళ్ళేది వెలుగు వైపుకా, లేక చీకటి వైపుకా? అని మనను మనం పరీక్షించుకుంటూ ముందుకు సాగాలి. అలా మన దిశను మార్చి వెలుగువైపుకు నడిపించడానికే గురువులు మనను గ్రహణ సమయంలో తప్పనిసరిగా ధ్యానం చెయ్యమని చెబుతారు. అంటే ఎప్పుడెప్పుడైతే మన మనస్సు బుద్ధిని అనుసరించకుండా దేహానికి లొంగిపోతూ వుంటుందో, అప్పుడప్పుడు మనం ధ్యానం చేయాలన్నమాట. ఈ మాటను మాటిమాటికి గుర్తు చేయడానికే మన హిందూ సాంప్రదాయంలో ఉత్తరాయణం కన్నా దక్షిణాయణం లోనే చాలా ఎక్కువ పండుగలు వుంటాయి. అంతేగాని ఆ జ్ఞానాన్ని సంపాదించకుండా దేహాన్ని ఉత్తరాయణంలో విడిచిపెట్టినా, లేక దక్షిణాయణంలో విడిచిపెట్టినా పెద్ద తేడా ఏమీ వుండదు.

**శ్రద్ధాంజలి**

శ్రీబాబూజీ చిరకాల భక్తులు, శ్రీమతి కలిదిండి లక్ష్మీకాంతమ్మ (ఏలూరుపాడు డాక్టరమ్మగారు, కీ.శే. డా॥ కె. రంగరాజుగారి భార్య) 5-7-2019 నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 72 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక!

వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

'మనమందరమూ ఉపనిషత్తు ఉపాసనలో వున్నాము. ఈ ఆధ్యాత్మిక విద్యాభ్యాసమునకు అధికారిత్వం పొందివుండాలి. మొట్ట మొదట భక్తి శ్రద్ధలు కలిగి వుండాలి. గురు సమక్షంలో మనస్సు మౌనం వహించాలి. తనలో ప్రేరణ కలిగించే శక్తి ఏదో తెలుసుకోవాలంటే, మనస్సు దృఢ సంకల్పం కలిగి వుండాలి. ఆ శక్తియే మనలను ఉద్ధరించడానికి ఒక గురు రూపం ధరించి వచ్చి, వారి జ్ఞానామృతం (బోధ)ను అందిస్తారు. సర్వ సమర్పణ భావనతో గురువును ఆశ్రయించి, వారి చెంత వుంటే, వారి యొక్క ప్రేమ తత్త్వం, త్యాగ భావం, కరుణా స్వభావం ఏమిటో తెలుసుకో గలుగుతాము.

వారి అవతార కాలమంతా మనకోసం త్యాగం చేస్తారు. వారు మననుండి కోరేది ఏమీ లేదు. ఆ సత్యాన్ని గుర్తిస్తే చాలని వారి ఆవేదన. వారికి రూపంతో పని లేదు. వారు తత్త్వ స్వరూపులు. ఇది గుర్తిస్తే చాలు. ఒక ఉపనిషత్తు ఏమిటి, ఇటువంటి తత్త్వాలు ఎన్నైనా గ్రహించగలం. ఉపనిషత్ సారమే గురువు యొక్క దివ్య చరణారవిందములు అని ఈ ఉపనిషత్తులో గురువు యొక్క నిజ తత్వాన్ని, ప్రాముఖ్యతని, ఏ విధంగా గురువుని ఆశ్రయించాలో మరల మరల ఉద్బోధిస్తూవున్నారు.

ఆ శక్తియే అతడే బ్రహ్మ, శివుడు, అతడే ఇంద్రుడు. అతడు నాశనము లేనివాడు. అతడు పరమమైన ప్రకాశము కలవాడు. అతడే విష్ణువు. అతడు ప్రాణము, కాలము, అగ్ని, చంద్రుడు కూడా అయి వున్నాడు. ఇవన్నీ కూడా ఏకైక ఆ సచ్చిదానంద పరమాత్మను గుర్తు చేసే చిహ్నాలే. అన్ని స్వరూపాలకు, నాశనములేనిది, పరమమైన ప్రకాశము కలది అయిన ఒక్కటి ఆధారమై వున్నది. అదే ఈ కనిపించే రూపాలన్నిటికీ శక్తినిస్తోంది. మనం ధ్యానం చేసుకుంటుంటే తెలుస్తుంది ఏమని? మనలో వున్న ఆత్మశక్తి కోటి సూర్యుల ప్రకాశము కలది అంటే ఆ సూర్యుడికి, బ్రహ్మకి, విష్ణువుకి, శివుడికి, ఇంద్రుడికి, చంద్రుడికి ఎవరు శక్తినిచ్చారు? ప్రాణానికి ఆధారం శక్తినిచ్చినది అదే అని.

లోతుగా వెళ్ళి విచారణ చేస్తే తెలుస్తుంది- ఒక వ్యక్తి ప్రాణం వదిలి వేసినా, బయట ప్రపంచం ఏమీ ఆగిపోవటం లేదు. సర్వసృష్టి అలాగే

వుంటుంది. ఏది వుంటే వున్నది అని గుర్తిస్తాం? ఏది లేకపోతే లేదు అని అంటున్నాము? పోనీ శరీరంలో నుంచి ప్రాణం పోయింది అని ఎవరైనా చూశామా? అది కనిపించేది కాదు. ఉన్నప్పుడు ఆ ఉనికిని ఈ అవయవాలతో చూడలేము.

మానవుడు కైలాసం పర్యటన చేసి రావచ్చు. కానీ ఆ పైకి వెళ్ళి తిరిగి వచ్చినవాడు ఎవడూ లేడు. అక్కడ వున్న ఈశ్వరానుభవం మనం వున్న చోటనే పొందవచ్చు. మన అనుష్ఠానం ద్వారా ఆ క్షేత్రంలో వున్న క్షేత్రజ్ఞుడిని దర్శించ వచ్చు. కైలాసంలో ఈశ్వరుడు, కాళహస్తీశ్వరుడు, నర్మదేశ్వరుడు, మనలో వున్న ఈశ్వరుడు వేరు కాదు. బోధ మధ్యలో శ్రీ మాతాజీ కీర్తన పాడుతూ ......

మన్ కవాట్ ఖోలో, మలిన విషయ్ ధోలో, రామ్‌కో బులాలో ప్రేమ్‌సే బసాలో, రామ్‌కో పహచాన్‌లో ప్రేమ్‌సే అపనాలో.

రామ్‌కో బులాలో ప్రేమ్‌సే బసాలో - 'రాముడిని నీ హృదయంలోకి పిలు, ప్రేమతో హృదయంలో ప్రతిష్ఠించుకో' అంటే అది సగుణ భావన. రామ్‌కో పహచాన్‌లో ప్రేమ్‌సే అప్‌నాలో - 'రాముడిని గుర్తించు. గుర్తిస్తే అది తానే అయిపోతున్నాడు.' ముందర భక్తి భావనతో రాముడు నా వాడు అంటున్నాము. తరువాత ఆ రాముడు తానే అయిపోతున్నాడు. ఇది నిర్గుణ భావన

-సశేషం

ఆత్మ సర్వవ్యాపి, అనంతము, సచ్చిదానందము, శాశ్వతము. అది మార్పు చెందదు. దానికి షడ్భావ వికారములు లేవు. ఆత్మయొక్క స్వప్రకాశముచేతనే సర్వప్రపంచము ప్రకాశిత మవుతోంది. అది అద్వితీయము, నిస్సంగము. ఈ ఆత్మ సహజస్ఫూర్తితోనే తెలియ బడుతుంది.

- శ్రీ కాళీబాబు

# సమర్థ సద్గురు నాధుని దివ్య చరిత్ర

## బొంబాయి శాస్త్రిగారితో శ్రీబాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

(గత సంచిక తరువాయి)

నారాయణ ఆ క్షణం నుండే శ్రీ బాబుకు తన తను మనో ధన సర్వశ్వమును అంకితం చేసుకున్నాడు. ఆ రోజే విమానంలో బయలుదేరి హైదరాబాదు వచ్చి, అక్కడ నుండి టాక్సీలో గుంటూరు వచ్చి పాండుగారింట్లో ఉన్న శ్రీ బాబు దర్శనం చేసుకున్నారు. శ్రీ బాబు " నీ విశ్వాసమే సదా నీకు రక్ష" అని ఆశీర్వదించారు. తిరిగి నారాయణ బొంబాయి చేరుకున్నారు. అప్పటి నుండి బొంబాయి శాస్త్రిగారి కుటుంబ సభ్యులందరూ శ్రీ బాబునే పరమ దైవంగా భావించుకున్నారు. శాస్త్రిగారికి కూడా శ్రీ బాబు పట్ల ఎంతో కృతజ్ఞతా భావమూ , గౌరవము ఏర్పడినా వారు మానవ మాత్రులే అనే భావం మాత్రం అలాగే ఉండి పోయింది.



ఆ తరువాత నారాయణ, దీక్షితులు, అన్నపూర్ణమ్మగారు శ్రీ బాబు వద్దకు అవకాశమున్నపుడల్లా వెళుతూ వుండేవారు. శాస్త్రిగారిని ఒప్పించి వారిని కూడా తీసుకుని వెళ్ళేవారు. అప్పుడు కూడా మిగతా వారు నమస్కరించుకున్నా శాస్త్రిగారు మాత్రం నమస్కరించేవారు కాదు.

ఒకసారి ముంజవరపుకొట్టులో జరిగే శివరాత్రి మహోత్సవానికి నారాయణ వాళ్ళు శాస్త్రిగారిని తీసుకుని వెళ్ళారు. శివరాత్రి నాటి సమయంలో, గోదావరి నది మధ్య బల్లకట్లతో నిర్మించిన వేదికపై శ్రీ బాబు సింహాసనాసీనులై ఉండగా సంకీర్తన, సత్సంగ సమావేశము, శ్రీ బాబు దివ్య బోధ, అనంతరము శ్రీ సద్గురు పాదపూజ జరిగాయి. పూజానంతరం శ్రీబాబు భక్తులకు రక్షను ప్రసాదిస్తున్నారు. బొంబాయి శాస్త్రిగారి వంతు వచ్చింది. అప్పుడే శాస్త్రిగారు ఈ అధ్యాయం మొదట్లో చెప్పిన విధంగా శ్రీ బాబుకు మనవి చేసుకుని సాష్టాంగ వందనం

చేసుకున్నారు. శ్రీ బాబు కొంతసేపు శాస్త్రిగారిని అలానే ఉంచి తరువాత వారికి రక్షను ప్రసాదించి హితవు చెప్పారు.

అప్పటి నుండి దైవమంటే శ్రీ బాబు మాత్రమే అనే నిశ్చయ బుద్ధి కలిగింది. 1972లో ఆశ్రమ నిర్మాణానంతరం వారు సకుటుంబంగా, తప్పక ఏడాదికొకసారైనా ఆశ్రమానికి వచ్చి కొన్నాళ్ళుండి వెళ్ళేవారు.

ఒకసారి శ్రీ బాబు " శాస్త్రిగారూ! యింత వరకు మీరు బొంబాయిలో అనుభవించినది చాలు. కాలం అమూల్యమైనది. కనుక శేష జీవితమంతా వానప్రస్థాశ్రమము పాటిస్తూ ఆశ్రమంలో స్థిర నివాసులు కండి" అన్నారు. శాస్త్రి గారు సంతోషంగా అంగీకరించారు. ఆ వెంటనే ఆశ్రమానికి వచ్చి ఒక కుటీరం నిర్మించుకుని ధర్మ పత్ని సమేతంగా వారు ఆశ్రమ నివాసులైనారు.

ఆ రోజు నుండి తమ తుది శ్వాస విడిచే వరకు శాస్త్రి గారు ఉభయ సంధ్యలలోను ప్రార్థనకు వెళ్ళటం, తదితర ఆశ్రమ కార్యక్రమాలు అన్నిటిలోనూ పాల్గొనటం, యింట్లో ఉన్నంత సేపూ పూజానుష్ఠానాల లోనూ, ధ్యానంలోను గడపటం - ఇదే దినచర్యగా ఆచరించేవారు. మిత భాషణము, మితాహారము, మితనిద్ర - ఈ మిత త్రయమునే తమ మిత్ర త్రయముగా చేసుకున్నారు.

శాస్త్రిగారి యీ క్రమశిక్షణ పూర్వక దినచర్య శ్రీ బాబును ఎంతో అలరించింది. ప్రతీ రోజు శ్రీ బాబు తమ ప్రాత: కాల వ్యాహ్యాళి సమయంలో శాస్త్రిగారింటికి వెళ్ళి చూసి వచ్చేవారు. శాస్త్రిగారు సామాన్యంగా ధ్యానంలోనే ఉండేవారు. లేకపోతే శ్రీ బాబు వారిని పలుకరించేవారు. శాస్త్రిగారు వినయ వినమ్రతలతో ఆచి తూచి మాట్లాడేవారు. వారెన్నడూ దారాపుత్రాది గృహ విషయాలను గురించి గాని తమ వ్యక్తిగత సమస్యలను గురించి గాని మాట్లాడేవారు కాదు. "భగవానునికి సర్వమూ తెలుసు. మనం చెప్పుకోవలసిన అవసరమే మున్నది? రక్షణ భారమంతా ఆయనే వహిస్తున్నప్పుడు మనకు సమస్యలేముంటాయి? " అనే వారు. శాస్త్రిగారి యీ స్థిమితత్త్వమునకు శ్రీ బాబు మరింతగా ఆనందపడే వారు.

- సశేషం

-రమణ ప్రసాద్

## విష్ణు  కథలు

# శ్రీ శంకర భగవత్పాదులు

అదొక చిన్న పల్లెటూరు. ప్రక్కనే ఒక నది. ఒకనాటి ఉదయం ఆ నదిలో ఎనిమిదేళ్ల బాలుడొకడు స్నానం చేస్తున్నాడు. హఠాత్తుగా ఒక మొసలి అతని కాలు పట్టుకుంది. నదిలోపలికి ఈడ్చుకు పోతోంది. ఆ బాలుడు "రక్షించండి, రక్షించండి" అని కేకలు వేస్తున్నాడు. అతడి కేకలు విని గట్టుమీద జనం పోగయ్యారు. దగ్గరలోనే ఉన్న ఇంటి నుండి బాలుడి తల్లి కూడా పరుగు పరుగున వచ్చింది. "నా కుమారుడిని మొసలి లాక్కుపోతోంది, వాడిని కాపాడండి" అని వేడుకుంది. కాని ఎవరూ నదిలో దిగి బాలుని రక్షించే సాహసం చేయలేకపోయారు. బాలుడిని మొసలి ఇంకా ఇంకా లోపలికి బలంగా లాక్కుపోతోంది.



విడిపించుకోవటానికి బాలుడు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాడు. తన ప్రయత్నం వృధా అనుకుని "అమ్మా! నాకు మరణం తప్పదు. సన్యసించటానికి అనుమతి ఇవ్వమని ఎన్నాళ్లనుంచో కోరుకుంటున్నాను. నీవు అనుమతించలేదు. ఇప్పుడైనా అనుమతించు. ఈ అవసాన సమయంలోనైనా నా కోర్కెతీర్చు. ఈ అవసాన సమయంలో తృప్తిగా మరణిస్తాను లేదా "సన్యసించిన వాడితో నాకు పని ఏమిటి" అని ఈ మొసలి నన్ను విడిచి పెట్టినా విడిచిపెట్టవచ్చు. "అమ్మా! నా మాట కాదనకు" అని బ్రతిమాలుకున్నాడు. ఇక చేసేదిలేక ఆ తల్లి కుమారుడిని సన్యాసానికి అనుమతించింది.

ఆ బాలుడు మానసికంగా సకల బంధాలను త్రెంచుకున్నాడు. మానసికంగా సన్యాసి అయ్యాడు. వెంటనే ఆ మొసలి అతడిని విడిచిపెట్టి తన

దారిని తాను పోయింది. బాలుడు ఈదుకుంటూ ఒడ్డు చేరాడు. తల్లి పాదాలకు నమస్కరించాడు. తల్లి అతడిని కౌగిలించుకుని, ముద్దాడి "రా నాయనా! ఇంటికి పోదాం!" అంది. నేను సన్యాసిని కదా! ఇక నాకు ప్రపంచమే ఇల్లు. నాకు శెలవు ఇవ్వు" అన్నాడు ఆ బాలుడు. తల్లి ఎంత బ్రతిమాలినా వినలేదు. ఆమెను అక్కడ ఉన్న బంధువులకు అప్పగించి ఆమె యోగక్షేమాలు చూస్తూ ఉండమని, "అమ్మా నాకోసం బెంగపడకు. నీ అవసాన సమయంలో నన్ను స్మరించు, నేను తప్పక వస్తాను. నా చేతులమీదుగా నీకు ఉత్తర క్రియలు జరిపిస్తాను" అని చెప్పి తల్లికి, బంధుమిత్రులకు వీడ్కోలు చెప్పి ఉత్తరాభిముఖంగా సాగి పోయాడు. అతడు కనపడనంత దూరం అతడివైపే కన్నీరు కారుస్తూ చూసి కనుమరుగు అయిన తర్వాత ఆ తల్లి ఇంటి ముఖం పట్టింది.

ఆ బాలుడి పేరు శంకరుడు. ఆ ఊరు మలబారులోని కాలడి. దాని ప్రక్కనే ప్రవహిస్తున్నది పూర్ణానది.

భారతీయ చింతనలోనే కాదు ప్రపంచ తత్త్వ చింతనలో శంకరునిది అద్వితీయ స్థానం. అతడి మేధాశక్తి నిరుపమానం. మహా తాత్త్వికుడు, మహా తార్కికుడు. తన తర్కబలంతో అనేక మత వాదాలను ఖండించి అద్వైత మత స్థాపన చేసిన ప్రజ్ఞాశాలి. శ్రీరామానుజుడు, మధ్వాచార్యుడు, వల్లభాచార్యుడు అద్వైత వ్యతిరేక మతాలను ప్రచారం చేశారు. అవి ప్రజా బాహుళ్యానికి అంగీకారాలయినాయి. కాని తాత్త్విక దృష్టిలో అవేవీ శంకరాద్వైతంతో తులతూగలేవు. ఈనాటికీ అద్వైతానిదే అగ్రస్థానం. పాశ్చాత్యులకు సైతం భారతీయ చింతన అనగానే జ్ఞాపకం వచ్చేది అద్వైతమే.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD